


నేటి దినపత్రిక

19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 9 డిసెంబర్ 2025 పేజీలు 10


### ఇందిరానగర్‌లో..

# నిరుపేదలకు అండగా ఉంటా

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ ఇందిరా నగర్ లో నూతన పైప్ లైన్ పనులు వాటర్ వర్క్స్ అధికారులు నిర్మాణం చేస్తున్న సందర్భంగా ఐడీపీఎల్ అధికారులు పనులకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో వెంటనే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ ప్రాంతానికి వెళ్ళి ఎట్టిపరిస్థితుల్లో పనులు ఆపడానికి లేదని...ఇదంతా కూడా ఐడీపీఎల్ కు సంబంధించిన భూమి కాదని ఇప్పటికే ఇక్కడ డ్రైనేజ్...కరెంట్ లైన్లు..రోడ్లు నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు...ఎంతో మంది నిరుపేదలు దాదాపు 70 ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న ఈ ప్రాంతంలో పనులు ఎలా అడ్డుకుంటారని మండిపడ్డరు. 4 గంటలు అక్కడే బైఠాయించి పనులు ఆపేది లేదని ..ఒకవేళ పనులు ఆపితే ఇక్కడే కూర్చుంటానని తేల్చి చెప్పడంతో పోలీస్ అధికారులు సర్దిచెప్పడంతో సంయమనం పాటించారు... ...అంతే కాకుండా అధికారులకు కాలనీ అంతా పనులు ఏ విధంగా చేశామో వివరించారు...అనంతరం వాటర్ వర్క్స్ అధికారులు పనులు కొనసాగించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దాదాపు 70 ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న నిరుపేదలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని పెండింగ్ లో ఉన్న పనులు కూడా పూర్తి చేయాలని సంకల్పించుకున్నారని అన్నారు ...ఇలా ఐడీపీఎల్ అధికారులు పనులు అడ్డుకుంటే నిరుపేదలను కాపాడుకోవడానికి దైనికైన సిద్ధం అని తేల్చి చెప్పారు...ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి...స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జీహెచ్ఎంసీ వ్యాప్తంగా

# ప్రజావాణికి 226 అర్జీలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 60 విన్నపాలు, ఫిర్యాదులు అందాయి.అలాగే జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 166 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 72, ఎల్బీనగర్ జోన్ లో 18, సికింద్రాబాద్ జోన్ లో 29, శేరిలింగంపల్లి జోన్ లో 35, చార్మినార్ జోన్ లో 10, ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు వేణు గోపాల్ , సుభద్రాదేవి, సత్యనారాయణ, మంగతాయారు, వెంకన్న, సి ఈ రత్నాకర్, జాయింట్ కమిషనర్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్కులను అభివృద్ధి చేస్తాం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని లిపి అండ్ టి పార్క్ ( సురభి పార్క్) మరియు కెనరా బ్యాంక్ పార్క్ లు సుమారు రూ: 8 లక్షల నిధుల తోలి ఆహ్లాదకరమైన వాతావరణం తో అభివృద్ధి చెంది,అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు ..గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ .ఈ సందర్భంగా హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రకాంత్, మేనేజర్ ధీరజ్

మిగతా 2లో

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై యువతకు అవగాహన కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ జి.ముకుందరెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 సదస్సులో ప్రదర్శిస్తున్న అన్ని అంశాలపై నేటి యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకందరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంక్షేమ శాఖ,విద్యా ,పరిశ్రమల,క్రీడల శాఖల అధికారులతో ఫీచర్ సిటీలో ఏర్పాటు చేసిన గ్లోబల్ సమ్మిట్‌లో ఆనేక అంశాలపై చేపట్టిన ప్రదర్శనలద్వారా తిలకించేవిధంగా యువత భవిష్యత్ ఉద్దేశ్యంపై అవగాహన కల్పించేందుకు చేపట్టవల్సిన చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు,10నుంచి 13వ తేదివరకు నిర్వహించే గ్లోబల్ సమ్మిట్‌ను ప్రజలతోపాటు విద్యార్థిని, విద్యార్థులు సందర్శించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అవకాశం కల్పించిందన్నారు. అందుకుగాను జిల్లాకు చెందిన ఇంజినీరింగ్,ఇంటర్,డిగ్రీ,ఐ.టి.ఐ.ఇతరత్రా విద్యార్థులను సందర్శనలకు తీసుకుని వెళ్ళి అక్కడి ఆవిష్కరణలపై అవగాహన పెంపొందించేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనిసంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. రవాణా సౌకర్యంకోసం ప్రత్యేకంగా బస్సులను సమకూర్చుతున్నామని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నోడల్ అధికారులను,కాలేజీల వారిగా ఇన్‌ఛార్జీ అధికారులను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. నియమించిన అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని,అధికారులకు ఏప్పటికప్పుడు పూర్తి సమాచారం చేరవేయుటకు వెంటనే ఒక వాట్సాప్ గ్రూప్‌లో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఏ ఏ పాఠశాల,కళాశాలకు చెందినవారో వారికి సంబంధించిన బస్సులకు బ్యానర్లు ఏర్పాటుచేసి,ఉదయం బయలుదేరుటకు ముందు ఫోటోలుతీసి

మిగతా 2లో



# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై యువతకు అవగాహన కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి** :వాట్సాప్‌లో అప్లోడ్ చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులను తీసుకుని వెళ్ళి,తిరిగి తీసుకుని వచ్చే బాధ్యత పూర్తిగా సంబంధిత అధికారులపైనే ఉంటుందని ఆయన సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అనేది ఆవిష్కరణలు,వ్యవస్థాపకతకు యువత సాధికారతను ప్రదర్శించే ఒక ప్రధాన అంతర్జాతీయ వేదికగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు స్టాల్స్ వర్క్ షాపులు సందర్శనలు సమయంలో పరిశ్రమల నిపుణులతో ముఖాముఖి వివరించడంతోపాటు జ్ఞానం పురోగతిపై అవగాహన పొందవచ్చునని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో ఉత్సాహభరితమైన ప్రేరణ కలుగుతుందని,తద్వారా తెలంగాణ రైజింగ్-2047లో విద్యార్థులు భాగస్వాములు అవుటకు ఎంతో వీలుకలుగుతుందని ఆయన చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంకాగా సదస్సుల ప్రభావంతో పెట్టుబడులే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినందున యువతకు ఉపాధి అవకాశాలు భారీగా కలుగవచ్చునని,అందులకుగాను తెలంగాణ రైజింగ్-2047పై యువతకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఆవిష్కరణ,ప్రగతిశీలపై విద్యార్థులకు పరిశ్రమల ప్రతినిధులతో ప్రతి రోజు అధిక సంఖ్యలో విద్యార్థులకు అభివృద్ధి అంశాలపై వివరించేవిధఃగా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు ఆర్.కోటాజీ,జి. ఆశన్న,డి.ఎం. పరిశ్రమల శాఖ ప్రవీణ్,జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,ఆర్టీసి రీజినల్ మేనేజర్ సుచరిత,జిల్లా యువజన క్రీడల అధికారి సుధాకర్, సి.డి.పి.ఓ.సుమలత,విద్యాశాఖ అధికారులు సాయిప్రసాద్,చంద్రశేఖర్‌తోపాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎ.పి.మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొన్న జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోగల కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో ఏ.పి.మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి ప్రత్యేకంగా జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారితోకల్సి ఓట్ల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికల ఫలితాలు లెక్కింపు ప్రక్రియ మంగళవారం వరకు పూర్తి అయ్యే అవకాశం ఉందని జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఇదిలా ఉండగా ఆదివారం రాత్రివరకు విశాఖపట్నం,రాజమండ్రి, ఖమ్మం,విజయవాడ,గుంటూరు,వరంగల్,కరీంనగర్‌లకు సంబంధించిన ఓట్ల డబ్బాలు అర్థరాత్రివరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు ప్రత్యేక కార్లతో ఓట్ల డబ్బాలను తీసుకువచ్చి,ఇక్కడి సహకార శాఖ అధికారులకు అప్పగించారు. అదేవిధంగా మహరాష్ట్ర,ముంబై, రాజస్తాన్‌లోని ప్రాంతాలనుంచికూడ ఎన్నికల ఓట్ల డబ్బాలను ప్రత్యేకంగా విమానాలద్వారా సోమవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తీసుకువచ్చి,గట్టీ పోలీసు బందోబస్తుమధ్య ఓట్ల డబ్బాలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. సోమవారం ఉదయంనుంచి సంబంధిత అధికారులు ఓట్ల లేక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 37,000కుపైగా ఓటర్లు ఉండగా, వాటిలో ఎన్నిక రోజున కేవలం ఓటింగ్ శాతం కేవలం 13,429 ఓట్లు అనగా 36.16 శాతంమేరకే ఓట్లు పోల్ అయిన విషయం పాఠకులకు తెలిసిందే.

## క్రీడలు క్రమశిక్షణ, సహనాన్ని కూడా పెంపొందిస్తాయి : కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాల్సిన అవసరం ఉందని, క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, సహనాన్ని కూడా పెంపొందిస్తాయని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించినా క్రీడాకారిణి వేదను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శాలువాతో సన్మానించి, బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ నెల 6, 7 తేదీలలో రాష్ట్ర స్థాయిలో సంగారెడ్డి జిల్లాలోని బీదర్ ఫంక్షన్ హాల్లో జరిగిన పోటీలో ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3లో (ముద్దం ఎంక్లేవ్)లో నివాసం ఉంటున్న పంతంగి గీత లక్ష్మీపతిల పెద్ద కుమార్తె క్రీడాకారిణి వేద బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించి దేశ రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు



తీసుకురావాలని అన్నారు. భవిష్యత్తులో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు.

# బీజేపీలో చేరిక!!



తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరమ్ చైర్మన్ అబ్బగోని అశోక్ గౌడ్ బీజేపీ లో చేరారు.ఆయనతో పాటు 400మంది మహిళలు యువత పార్టీ లో చేరారు. దినేష్ కులా చారి ఏలేటి మల్లికార్జున రెడ్డి బీజేపీ నేతలు పాల్గొన్నారు : **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# ఘంటసాల జయంతి వేడుకలు



గోవింద్ టాలెంట్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది .సంస్థ అధ్యక్షులు గాయకుడు గోవింద్ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.మూడురోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఘంటసాల జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.డిసెంబర్ 10 వరకు ఈ ఈవెంట్ ఉంటుంది.
**: ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# పార్కులను అభివృద్ధి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి :**

వారి సిబ్బంది బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ తోలి కలసి పనులు పూర్తైన పార్కులను పర్యవేక్షించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న పార్కు లను, సీనియర్ సిటిజన్లకు,పిల్లలకు, స్థానికులకు,చక్కటి వాతావరణం,ఆహ్లాదకరమైన పచ్చటి చెట్లు,మొక్కలతో ఆధునీకరించి పార్కులను అందుబాటులోకి తెస్తున్నదుకు సంతోషకరంగా వుందని అన్నారు.కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,జ్ఞానేశ్వర్,రాజ్ కుమార్ మరియు స్థానిక కాలనీ వాసులు కళావతి,రాజేశ్వరి,రాజులి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సేవ అన్వేషి దాము గేదెల



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : అమెరికాలో తెలుగువారి సమస్యల పరిష్కారానికి దాము గేదెల ఎంతో కృషి చేస్తున్నారని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో యువకళావాహిని ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సేవకుడు, కళాపోషకుడు దాము గేదెల (యూఎస్ఏ) 70వ జన్మదిన (సప్తతి) సందర్భంగా ఆత్మీయ అభినందన రవీంద్రభారతిలోని సమావేశమందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుమన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవ చేయడానికి వయసుతో సంబంధం లేదని పేర్కొన్నారు. దాము తనకెంతో ఆత్మీయుడని తెలిపారు . ఆయన గ్రామానికి అనేక సేవలను చేశారని వివరించారు. ఈ సందర్భంగా దాము దంపతులను ఘనంగా సన్మానించారు. సాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సినీ నటుడు చక్రపాణి, సినీ నటి రోజారమణి, పేరడి గురుస్వామి, సివిఎన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాము గేదెల జీవితంపై డాక్యుమెంటరీ ప్రదర్శనను ప్రదర్శించారు. సభకు ముందు గాయనీ, గాయకులు డిఎ. మిత్రా, పవన్ కుమార్, అఖిల, రేవతి,
డి. సీత వ్యాఖ్యానం: సినీవిజ్ఞానవిశారద ఎస్.వి. రామారావు, ఉపాధ్యక్షులు, యువకళావాహిని ఎమ్.ఏ. హమీద్ యువకళావాహిని అధ్యక్షుడు
కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానసికోల్లాసానికి సరైన మార్గం ఆధ్యాత్మిక చింతన : మన్నే రాజు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మానసికోల్లాసానికి సరైన మార్గం ఆధ్యాత్మిక చింతన అని, యంత్రిక జీవితంలో వీలు చిక్కినప్పుడల్ల దైవ కార్యాల్లో భాగస్వాములు కావాలని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు అన్నారు. సోమవారం బాచుపల్లిలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహపడి పూజా కార్యక్రమం కొమ్మ పవన్ కుమార్ కన్నె స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి భాస్కర్ స్వామి, గన్ని, ప్రసాద్, ఎరుకల రాజేష్ స్వామి, చిన్న ముదిరాజ్ స్వామి, రాంపూర్ గౌరీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చాయ్ షాట్స్ కంటెంట్, క్రియేటర్స్ సినిమాస్ లానే పాపులర్ అవ్వాలి

**- హీరో, ప్రొడ్యూసర్ రానా దగ్గుపాటి - చాయ్ బిస్కెట్ నుంచి మరో సంచలనం - 'చాయ్ షాట్స్' గ్రాండ్‌గా లాంచ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలుగు డిజిటల్ ఎంటర్టైన్‌మెంట్‌కి పదేళ్లుగా కొత్త దారులు చూపిస్తున్నచాయ్ బిస్కెట్, దేశంలోని తొలి రీజినల్ షార్ట్ సిరీస్ ఓటీటీ ప్లాట్‌ఫారం 'చాయ్ షాట్స్' ను గ్రాండ్ గా లాంచ్ చేసింది.క్రియేటర్ల కోసం రెండు బిగ్ అనౌన్స్మెంట్స్ 1. క్రియేటర్ గేట్‌వే, మధ్యవర్తులు లేకుండా నేరుగా కథలు పిచ్ చేసుకునే పోర్టల్. "పిచ్ నుంచి లైవ్ వరకూ 45 రోజుల్లో!" అని చా షాట్స్ హామీ ఇస్తోంది.. అప్రూవల్, షూట్, రిలీజ్ మొత్తం త్వరితగతిన జరుగుతుంది. 2. ?20 కోట్ల క్రియేటర్ ఫండ్ రాబోయే ఆరు నెలల్లో 200ం క్రియేటర్లతో కలిసి ఒరిజినల్ షోస్ రూపొందించేందుకు భారీ పెట్టుబడి. కొత్త రైటర్స్, డైరెక్టర్లు, నటులు ఎదగడానికి పెద్ద వేదిక. ప్రముఖ ఇన్వెస్టర్ల నుంచి భారీ మద్దతు రైజ్ చేసింది. ఏంజెల్ ఇన్వెస్టర్లు:

రానా దగ్గుబాటి (నటుడు, నిర్మాత), శ్రీ హర్ష మజేటి %ఽ% నందన్ రెడ్డి (స్విగ్గీ వ్యవస్థాపకులు), ఫణీంద్ర సమా (రెడ్‌బస్ స్థాపకుడు), అలఖ్ పాండే %ఽ% ప్రత్యేక్ మహేశ్వరి (ఫిజిక్స్‌వాలా వ్యవస్థాపకులు), అరవింద్ సాంకా, పవన్ గుంటుపల్లి, రిషికేశ్ ఎస్ ఎర్ (రాపిడో స్థాపకులు), రోహిత్ చెన్నమనేని (డార్విన్‌బాక్స్ సహ వ్యవస్థాపకుడు)

అమర్ నగరం (విర్జియో వ్యవస్థాపకుడు) 'చాయ్ షాట్స్' యాప్ లాంచ్ ఈవెంట్ లో హీరో, ప్రొడ్యూసర్ రానా దగ్గుపాటి మాట్లాడుతూ.. అందరికీ హాయ్. ఓటిటిలు లేనప్పుడు, అమితాబచ్చన్ తప్పితే మిగతా స్టార్స్ ఎవరూ కూడా టీవీలోకి రానప్పుడు, తెలుగు వాళ్లకి థియేటర్ తర్వాత జెమినీ టీవీ ఒక్కటే ఉన్నప్పుడు.. ఆ సమయంలో శరత్ అనురాగ్ ని నేను కలిశాను. వీళ్లకున్న కల్చర్, ఆటిట్యూడ్, క్రియేటివ్ పర్స్పెక్టివ్ అద్భుతం. మేము కలిసి టీవీ షోలు, స్టేజి ఈవెంట్స్, మూవీ మార్కెటింగ్ ఎలా ఎన్నో చేశాం. నా ప్రతి జర్నీలో వాళ్ళు ఉన్నారు. చాయ్ షాట్స్.. కంటెంట్ క్రియేటర్స్ చేతిలో ఒక ఎక్స్ట్రీమ్ పవర్. ప్రస్తుతం 200 మంది క్రియేటర్స్ కి ఇది ఎంపార్ చేసింది. ఈరోజుల్లో ఆడియన్స్ ప్రతి దాన్ని బింజ్ వాచ్ చేస్తున్నారు. శరత్ అనురాగ్ ఆలోచనలు ఇన్నోవేటివ్ గా క్రియేటివ్ గా ఉంటాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. చాయ్ షాట్స్ లాంచ్.. మా మైత్రి మూవీ మేకర్స్ లాంచ్ లాగే ఫీల్ అవుతున్నాను. ఎందుకంటే మా రెండు సంస్థలు ఒకేసారి మొదలయ్యాయి. నాకు బిగినింగ్ నుంచి శరత్ అనురాగ్ తెలుసు. నేను మా కంపెనీలో ఒక ఇన్స్ట్రక్షన్ ఇచ్చాను. చాయ్ బిస్కెట్ శరత్ మాట్లాడుతూ.. హాయ్ ఎవ్రీబడీ. టెన్ ఇయర్స్.. 2 బిలియన్ వ్యూస్, అద్భుతమైన స్టోరీస్, టాలెంట్.. ఇదొక గొప్ప ప్రయాణం. మా లైఫ్ లో నెక్స్ట్ చాప్టర్ మొదలు పెడుతున్నాం. షార్ట్ సిరీస్ ఓటిటి ప్లాట్ఫామ్ ని లాంచ్ చస్తున్నాం. ఈ ఆలోచన వచ్చినప్పుడు ఎంటర్టైన్మెంట్ అంటే ఏమిటి అనే ఫండమెంటల్ క్వశ్చన్ మమ్మల్ని మేము అడిగాం.

చాయ్ బిస్కెట్ అనురాగ్ మాట్లాడుతూ.. మా కెరీర్ బిగినింగ్ నుంచి కొత్త కంటెంట్ క్రియేటర్స్ తో వర్క్ చేస్తున్నాం. వాళ్ళ దగ్గర చాలా మంచి ఎనర్జీ ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ చేస్తున్నప్పుడు కూడా దేశవ్యాప్తంగా ఉండే మంచి కంటెంట్ క్రియేటర్స్ తో కంటెంట్ చేయాలని భావించాం. మీరు చూసినప్పుడు చాలా అద్భుతంగా అనిపిస్తుంది. ఇప్పటివరకు మేము చేసిన 75 షోస్ లో కొత్త టాలెంట్ ని చూస్తారు. కొత్త టాలెంట్ ని తీసుకురావాలనేది మా ప్రయత్నం. ఈ యాప్ ఓపెన్ చేస్తే ఇండియా మొత్తం చూసేలా ఉండాలి. అందుకే మేము మూలల్లోకి వెళ్లి ఒక గొప్ప కంటెంట్ తీసుకురావాలని ప్రయత్నించాం. మేము ఇందులో ఇంకో మంచి ఫీచర్ తీసుకొచ్చాం. ఒక షో చూసినప్పుడు ఇందులో టెక్నీషియన్స్ యాక్టర్స్ అందరి పేర్లు ఉంటాయి.పర్ఫార్మెన్స్ నచ్చితే ఆ పేరు దగ్గరికి వెళ్లి క్లాప్ కూడా ఇవ్వచ్చు. మీకు నచ్చితే వాళ్లకి కొంత మనీ కూడా కాంట్రిబ్యూట్ చేయొచ్చు. మేము కొత్తగా యాడ్ చేసిన ఫీచర్ ఇది.

సీటీవో కృష్ణ మాట్లాడుతూ.. శరత్ అనురాగ్ తో కలిసి వర్క్ చేయడం చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. మేం చాలా అద్భుతమైన ప్రోడక్ట్ ని తయారు చేశాం. వర్టికల్ పాటర్న్ లో తయారుచేసిన కంటెంట్. ప్రతి ఎపిసోడ్ రెండు నిమిషాలు ఉంటుంది. ప్రతి ఎపిసోడ్లో మంచి హుక్ పాయింట్ ఉంటుంది. ఈ యాప్ యూస్ చేయడానికి అందరికీ అనువుగా ఉంటుంది. రెడ్‌బస్ వ్యవస్థాపకుడు ఫణీంద్ర మాట్లాడుతూ.. చాయ్ షాట్స్ రిఫ్లెక్షన్ ఆఫ్ తెలంగాణ రైసింగ్. చాయ్ షాట్స్ లో టాప్ ఇన్వెస్టర్స్ ఇన్వెస్ట్ చేశారు. అలాంటి ఇన్వెస్టర్స్ నుంచి ఇన్వెస్ట్మెంట్ తీసుకురావడం గ్రేట్ థింగ్. షాట్స్ లో చాలా వరకూ వల్గర్ కంటెంట్ చేస్తారు. కానీ మీరు గమనిస్తే చాయ్ షాట్స్ కంటెంట్ చాలా అద్భుతంగా ఉంటుంది.

డార్విన్‌బాక్స్ సహ వ్యవస్థాపకుడు రోహిత్ చెన్నమనేని మాట్లాడుతూ.. నేను చాయ్ బిస్కెట్ కి ఫ్యాన్. శరత్ వచ్చి మేము టెక్నాలజీ యాప్ కంపెనీని స్టార్ట్ చేయబోతున్నామని చెప్పారు. తను ఈ కంటెంట్ ఐడియా చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. శరత్ అనురాగ్ ఫ్యాషన్ అద్భుతం.

సెంట్రల్ క్యాటలిస్ట్ రాహుల్ హుమాయున్ మాట్లాడుతూ.. అందరికీ హాయ్.. శరత్ ని కలిసినప్పుడు చాలా ఎనర్జిటిక్ గా అనిపించింది.

# పోటీలు...!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : 11వ, డిస్ట్రిక్ట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ ను గెలాక్సీ టైక్వాండో అకాడమీ టేక్వాండో అసోసియేషన్ నిర్వహించింది ఛాంపియన్‌షిప్ జూనియర్,,సబ్ జూనియర్, క్రీడాకారులు 200 మంది పైగా అభ్యర్థులు పాల్గొన్నారు.పోటీలు, ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పోటీలో ముఖ్య అతిథిగా హాజరయ్యి, అధ్యక్షులు, దాసరి సుధీర్ , ఆర్గనైజర్ సెక్రెటరీ , పి,రాజ్ కుమార్ , టెక్నికల్ డైరెక్టర్, ఎం,రాకేష్ కుమార్ ,ప్రారంభించారు, తదితరు పాల్గొన్నారు క్యూట్ లిటిల్ చాంప్స్ ప్రీ స్కూల్, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్ విద్యార్థులు పాల్గొన్నారు:

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, HYDERABAD DISTRICT, AT: HYDERABAD**
O.S NO. 4508 OF 2025
BETWEEN:
Thimaipalli Srinivasulu&Another ....Plaintiffs
AND
The Tahsildar (MRO) and Another ...Defendants
To,
All Concerned (D2)
Please take notice that the Plaintiffs herein have filed the above suit against the Defendants to declare them as the Legal Heirs of the Deceased Late SMT. THIMAIPALLI HEMAVATHI in respect of The Hon'ble XIX Junior Civil Judge, Hyderabad District was pleased to take up the matter and have directed us to publish the said notice against the Defendant No.2 herein. Any concerned authority or office or others having any objection with regard to the above mentioned suit or against the Plaintiffs claim herein are requested to raise the same appearing before the court on the next date of hearing. The next date of hearing is fixed on 30-12-2025 at 10:30 AM. In the event of your absence, the case will be decided as per law.
(BY THE ORDER OF THE COURT)
Sd/- **B. DIWAKAR, M. SRINATH,**
Advocates.
# 3-11-221/3, Sri Shankar Colony, L.B.Nagar, Hyderabad - 074
Cell: 8639108066

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM XXV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT AT RAJENDRANAGAR**
O.S.No.547 of 2025
Between:
Sm.Suvydehi Pemmaraju & Ors ...Plaintiffs
AND
The Branch Manager & Ors ...Defendants
To
All Concerned
Please take notice that the Plaintiffsherein has filed a suit for declaration of legal heirs of Late. Sri. Sreenivasa Rao Pemmaraju against Defendants praying to be declared as legal heirs of Late. Sri. Sreenivasa Rao Pemmaraju and the same is posted for your appearance. You are hereby directed to appear in person or through your counsel on 05.01.2026 at 10.30 A.M before the Hon'ble III Addl. Junior Civil Judge Cum XXV Addl. Judicial Magistrate of First Class, Ranga Reddy District at Rajendranagarfailing which the case will be decided in your absence.
By the order of the Court
**B.BHARATH REDDY**
Advocate
G3, Pavani Avenue, Gulmohar Avenue Road Somajiguda, Hyderabad-82

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

## కృష్ణ గోపాల సేవా సమితి సేవా కార్యక్రమాలు హర్షణీయం

## బిఆర్ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందరెడ్డి



వనస్థలిపురం, మేజర్ న్యూస్:బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందరెడ్డిని కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమాజ హితం కోరుతు కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా వారు వివరించారు. అనాథలు, పేదలు, వృద్ధులకు సేవ చేసే వారికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా కటికరెడ్డి అరవిందరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్, జాయింట్ సెక్రెటరీ మనోజ్ గుప్తా, కార్యవర్గ సభ్యుడు సిద్దార్ద్ పొల్కం, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్‌కు చెక్

## మదీనాగూడ యూ-టర్న్ వద్ద దారి మళ్లింపు





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ ఆల్విన్ ఎక్స్ రోడ్ సమీపంలో భారీగా ట్రాఫిక్ ఏర్పడడంతో కొండాపూర్ వైపు నుండి వచ్చే ట్రాఫిక్‌ను తాత్కాలికంగా మదీనగూడ యూ–టర్న్ వద్ద (ఆల్విన్ సమీపంలో) ట్రాఫిక్ పోలీసులు దారి మళ్లించారు. సుమారు 300 మీటర్ల దూరం వరకు ట్రాఫిక్‌ను మార్చి, మియాపూర్ వైపు ఉండే రైట్ టర్న్‌ను మూసివేశారు.దీంతో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఫ్రీ లెఫ్ట్ టర్న్‌ను అందుబాటులో ఉంచారు.ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నామని, ప్రస్తుతం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగుతుందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు .

**IN THE COURT OF THE HONBLE III ADDL.TIONAL JUNIOR CIVIL JUDGE--Cum-III ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHACAL MALKAJGIRI, AT: MALKAJGIRI**
**O.S.NO. 633 OF 2025**
BETWEEN:
1.Chittoju Radha W/o.late Chittoju Mahesh, Aged About 33 years,Occ:House maker. 2.Chittoju Madan S/o. Late. Chittoju Mahesh,
Aged About 5 years, Occ: Student, The Plaintiff No.2 is minor being represented by his Natural mother Chittoju Radha i.e., the Plaintiff No.1
Both are presently R/o.H.No.57-101,Dattatreya Nagar,Chintal, HMT Road, Medchal-malkajgiri District ...Plaintiffs
AND
The Tahsildar (Mandal Revenue Officer) & Others ...Defendants
To,
All Concerned
Take notice that the above named plaintiffs have filed a suit for declare them as legal heirs of late.Chittoju Mahesh in respect of the below mentioned schedule property. The said suit has been posted to 18.12.2025 before the above mentioned court. There if anyone have objections and wish to contest the same, they can appear before the abovementioned court on the above said date at 10.30 A.M either in person or through pleader. Otherwise, the matter will be decided Ex.Parte.
**PLAINT "A" SCHEDULE PROPERTY**
All that the part and parcel of the Residential House on Plot no.14Part admeasuring 135.66 sq.yards or 113.41 sq.Mtrs, In Survey no.587,with a Built up area of 1120.00 Sft.,in R.C.C, situated at Dammaiguda H/o.Nagaram village, Dammaiguda Grampanchayat, Kesara Mandal Medchal-Malkajgiri (previously Ranga Reddy) District and bounded by: **North** : Plot no.14 Part, **South** : Plot no.14 Part, **East** : Neighbours Land, **West** : 33' Wide Road.
**PLANT "B" SCHEDULE PROPERTY**
All that the part and parcel of the Residential House on Plot No.13 North part, admeasuring 144.00 sq.Yards, or 120.38 sq.Mtrs.,(out of 288.00 sq.Yards), with a Plinth area of Ground Floor 1150.00 Sft., and First Floor of 1150.00 Sft., Total 2300.00 Sft., in R.C.C in Survey No. 587,Situated at Dammaiguda H/o.Nagaram village, under Dammaiguda Municipality, kesara mandal, medchal-malkajgiri district.(previously Ranga Reddy ) district and bounded by: **North** : Plot No.12, **South** : Plot No.13 South Part, **East** : 33' Wide Road, **West** : Plot no. 10 and 9.
**(BY ORDERS OF THE COURT)**
**Sd/- M/s. Y.SUSHANTH**
**G. PRASHANTH, S.BHASKAR, K.NAVEEN.**
Advocates#3-6-203/1, Street No.15, Adj.to Maqdoom Bhavan, Bluefox Lane, Himayat Nagar,Hyderabad-29.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA**
O.S. No. 984 OF 2025
BETWEEN:
Sri. G. PREM RAJU & OTHERS ...PLAINTIFFS
AND
THE TAHSILDHAR, Malkajgiri Mandal & others ...DEFENDANTS
PUBLIC NOTICE
To
ALL CONCERNED
Please take notice that the above mentioned plaintiffs have filed the above suit to declare them as Legal Heirs of deceased Sri. G. NARASIMHA, against The Tahsildar, Malkajgiri Mandal, M. M. District, and All Concerned. The above matter is posted on 05-01-2026 for calling objection from concern person/ s and their written statements if any, hence the concern person/s if any are hereby required to appear before the Hon'ble court on 05-01-2026 at 10.30 A.M. either in person or through an Advocate, duly instructed by you concern failing which the matter will be decided exparte.
By order of the court
**B. RATHNAKAR RAO**
ADVOCATE
H.No. 24-22, Sivapuri, Malkajgiri, Hyderabad-500047.
Ph.No:9247483014

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA**
O.S. No. 1001 OF 2025
BETWEEN:
Smt. ANAMALI VEDA LAKSHMI & Others ...PLAINTIFFS
AND
THE TAHSILDHAR, Malkajgiri Mandal & Others ...DEFENDANTS
PUBLIC NOTICE
To
ALL CONCERNED
Please take notice that the above mentioned plaintiffs have filed the above suit to declare them as Legal Heirs of deceased Sri. ANAMALI SURESH KUMAR, against The Tahsildar, Malkajgiri Mandal, M. M. District, and All Concerned. The above matter is posted on 08-01-2026 for calling objection from concern person/ s and their written statements if any, hence the concern person/ s if any are hereby required to appear before the Hon'ble court on 08-01-2026 at 10.30 A.M. either in person or through an Advocate, duly instructed by you concern failing which the matter will be decided exparte.
By order of the court
**B. RATHNAKAR RAO**
ADVOCATE
H.No. 24-22, Sivapuri, Malkajgiri, Hyderabad-500047.
Ph.No:9247483014

## కార్పొరేటర్ నిధుల నుండి 1 కోటి రూపాయలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపడతాం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈశ్వరమ్మ బస్తీలో కార్పొరేటర్ నిధుల నుండి 1 కోటి రూపాయల ఖర్చుతో సీసీ రోడ్డు నిర్మానం పనులను చేపడతామని బీఆర్ఎస్ పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ వెల్లడించారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఈ ప్రాంతంలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు బాగా దెబ్బ తిన్నాయని, ఈ ప్రాంతంలో నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్ మేరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు బాగా దెబ్బ తిన్నాయని, ఈ ప్రాంతంలో నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్ మేరకు ఇటీవల కేటాయించిన కార్పొరేటర్ నిధుల నుండి కోటి రూపాయలతో రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని పవన్ కుమార్ గౌడ్ స్థానికులకు హామీ ఇచ్చారు. పారిశుద్ధ్య సమస్య ఈ ప్రాంతంలో బాగా ఉందని, పారిశుద్ధ్య సిబ్బంది కనీసం వారం రోజులకు ఒకసారి కూడా విధులకు హాజరు కావడం లేదని, తద్వారా వీధులన్నీ చెత్తా చెదారం తో నడవడానికి కూడా ఇబ్బంది ఉందని అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేసారు. ఈ సమస్యల పరిష్కారానికి వారం రోజుల గడువు ఇవ్వాలని, సాధ్యమైనంత వెంటనే సమస్యలు పరిష్కారం అవుతాయని పవన్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జీహెచ్ఎంసి సానిటరీ సూపర్ వైజర్ ధనగౌడ్, వాటర్ వర్క్స్ ఏ.ఈ. నవ్య, స్ట్రీట్ లైట్స్ శ్రీకాంత్ లతో పాటు బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, డివిజన్ అధ్యక్షులు రాజు, రవి, మహేందర్ గౌడ్, శ్రీరాములు, నాగలక్ష్మి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ శ్రీచైతన్య పాఠశాలలో అలరించి ఆలోచింపజేసిన 'హ్యాపీ క్లబ్' కార్యక్రమం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సోమవారం జూబ్లీహిల్స్ శ్రీచైతన్య పాఠశాలలో జరిగిన 'హ్యాపీ క్లబ్' కార్యక్రమం విద్యార్థులను, తల్లిదండ్రులను ఆనందపరిచి ఆలోచింపజేసింది. స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా సోమవారం ఉదయం 10గంటలకు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నిరోష మాట్లాడుతూ ఈమధ్య కాలంలో విద్యార్థులు, యువత ఆలోచనల్లో, ప్రవర్తనలో చాలా మార్పులు వచ్చాయని, వారిలో క్రమశిక్షణ లోపిస్తుందని, బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని, సామాజిక మాధ్యమాలను అనుసరించడం వలన ఎక్కువగా ప్రభావితమవుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సన్నిహితంగా ఉంటూ వారితో కలిసి ఆడుతూ పాడుతూ కొంత సమయాన్ని గడపాలని, తద్వారా వారి మనస్సును అర్థం చేసుకొని వారిని ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులుగా తయారు చేయవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎజిఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, కోఆర్డినేటర్ జయకుమార్, డీన్ బ్రహ్మయ్య, సిఅండ్ఎం ఇన్‌చార్జి రియాజ్, ఎస్ బ్యాచ్ ప్రణీత్, టెన్త్ ఇన్‌చార్జ్ ప్రసాదరావు, ఐపిఎల్ ఇన్‌చార్జ్ శరణ్, సిసి ఇన్‌చార్జ్ మోనిక, మోహినిలు పాల్గొన్నారు.

### పేదింటి ఆడబిడ్డలకు ఆసరాగా కల్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలు : పీఏసీ చైర్మన్ , ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ , భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన రూ.30,03,480/– ముప్పై లక్షల మూడు వేల నాలుగు వందల ఎనభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని 30 మంది లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి చెక్కుల రూపేణా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్నగా మారారన్నారు. ఆడపిల్లల పెండ్లి కోసం తల్లిదండ్రులు అప్పులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్,కాజా, ఖాసీం, లియకత్,శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ కార్యకర్తలు, మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పురాకృతి ఏకాదశ వార్షికోత్సవ వార్షికోత్సవం

## ఆకట్టుకున్న భూ కైలాస్, భక్త ప్రహ్లాద నాటక ప్రదర్శనలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపురాకృతి ఏకాదశ వార్షికోత్సవ కార్యక్రమం ఈనెల 7 వ తేదీ ఆదివారం సి.ఎస్.రెడ్డి , ప్రసాద్, పుట్రేవు సోదరుల దీప ప్రజ్వలనతో ఘనంగాప్రారంభమయింది. ముందుగా చెరుకుపల్లికి చెందిన ఉషోదయ నాట్యమండలి మొగిలిపువ్వు వెంకటసుబ్బయ్య నటన దర్శకత్వంలో ప్రదర్శించబడిన భూ కైలాస్ నాటకంలో రావణబ్రహ్మ విశ్వరూపాన్ని ప్రదర్శించారు. అతనిలోని రాక్షస స్వభావాన్ని రుచి చూపిస్తూనే భక్తి తత్వానికి కట గట్టి ఆద్యాత్మిక అభివృద్ధికి ప్రాణం పోశారు. సాయంత్రం సమావేశంలో ప్రముఖ నటులు నలుకుర్తి గాబ్రియేల్, శ్రీమతి గంధం రాజేశ్వరి లకు ఘనమైన సన్మానం జరిగింది. ముఖ్య అతధిగా విచ్చేసిన డా. డి.ఎస్ మూర్తి నటీనటులు ప్రతిభను కొనియాడుతూ నాటకకాలకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఆ తరువాత వెనువెంటనే ప్రదర్శించబడిన నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్ వారి మామిడాల అర్జున్‌రావు నట బృందంచే ప్రదర్శించబడిన భక్త ప్రహ్లాద నాటకం ఆద్యంతం ప్రేక్షకులను పరవశింపజేసింది. నవరసభరితంగా చూపరులను భావోద్వేగానికి గురి చేసింది. పుట్రేవు నాగేశ్వర్‌రావు, నీలకంఠేశ్వర్‌రావు, మధుమూర్తి, తాడినాడ భాను కళ్యాణ్, గరిమెళ్ల కృష్ణకుమార్ ల నిర్వహణలో మల్లాది వెంకటరమణ సహకారంతో మొత్తానికి రోజంతా నాటకాభిమానులందరికి ఈ కార్యక్రమం ఒక ఉత్సవం లాగా, పండుగ లాగా గడించింది.



## టెస్ట్ మ్యాచ్‌లు కాదు 'ట్వంటీ ట్వంటీ' మ్యాచ్‌లు కావాలి!

### బీజేపీ ఫార్మాట్ మార్చి పోరాటాలు చేయాలని సూచించిన నేతలు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అర్బన్ నక్సల్స్ పై చర్యతీసుకుంటామని, నక్సల్స్ ముక్తభారత్ లక్ష్యంతో కేంద్రప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ 'కగార్' విజయవంతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ధర్నాచౌక్ లో బీజేపీ నిర్వహించిన మహాధర్నాలో పేర్కొనడం గమనార్హం. హైదరాబాద్‌లో బాబ్రీమసీద్ కడ్తామంటున్న ముస్లీం సామాజిక వర్గం నేతలు కొందరు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. స్టేజీపై ఉన్న బ్యానర్‌లో మోడీ ఫోటో లేకపోవడం గమనర్హాం. స్టేజీపై నేతలు భారీగా ఆసీనులయి ఉన్నారు. స్టేజీ ముందు నేతల వెంట వచ్చిన బీజేపీ శ్రేణులు ఎక్కువసేపు కుర్చీల్లో కూర్చోలేదు. సెల్ఫీలు,తమ అభిమాన నేతలతో ఫోటోలు దిగుతూ కన్పించారు. రాంచందర్‌రావు మాట్లాడే సమయానికి ఎక్కువ భాగం ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి.గ్రామాల్లో సర్పంచ్ , వార్డు మెంబర్లుగా పోటీచేస్తున్న బీజేపీ నేతలపై దాడులు జరుగుతున్నాయని రాంచందర్‌రావు ఆరోపించారు. టెస్ట్ మ్యాచ్‌లు కాదు 20–20 మ్యాచ్‌లా బీజేపీ ఫార్మట్ మార్చి పోరాటం చేయాలని పలువురు నేతలు కోరడం గమనార్హం! ఓ చెట్టుకు 500డూప్లికేట్ నోట్లను వేలాడదీసారు. ఓ స్కూటీని వేలాడదీసారు. కాంగ్రెస్ పార్టీ యువతకు, మహిళలకు ఇచ్చిన హామీలను మరిచిందని ప్రతీకాత్మకంగా చెప్పడం విశేషం. కార్యకర్తలను ఈ చెట్టు ఆకర్షించింది.!

# అభినందన



శబరిమలై అయ్యప్పదేవాలయానికి కాలినడకన వెళ్ళివచ్చిన కళ్యాణిశివకుమార్‌ను ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అభినందించారు. సత్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ ముదిరాజ్, వై.శ్రీనివాస్ ఎం.ప్రభాకర్‌లు పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చి,తమ ఆర్జీలను అందజేసిన వాటిని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,వాటిని పరిష్కరించేదిశగా కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అధికారులను సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నేరుగా ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపైౖ ప్రజలు అందజేసిన సమస్యలపై జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశ్యమని,విన్నపాలను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి,త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం 246 ఆర్జీలను ప్రజలనుంచి స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏస్సీ కార్పొరేషన్ ఈ.డి. రమేష్,డి.ఎం.అండ్ హెచ్.ఓ.డా.వెంకటి,కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మి,జిల్లా సర్వే అధికారి శ్రీరామ్‌తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## -కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి








మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రెండు ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఘోరం గా విఫలమైందని నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం ఇందిరా పార్క్ లో నిర్వహించిన ధర్నాకు నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డితో పాటు మల్కాజిగిరికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకు లు ఆర్ కె శ్రీనివాస్, భాను ప్రకాష్, దొమ్మాటి సంతోష్ కుమా ర్, బక్క నాగరాజు, మంగేష్ కుమార్, మేకల మోహన్ యాద వ్ తదితరులు పార్టీ శ్రేణులతో కలిసి మల్కాజిగిరి నుంచి ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చిందని, కానీ, రెండు ఏళ్ల ప్రభుత్వ హయంలో హామీలను ఆచరణలో అమలు చేయలేక పోయిందని విమర్శించారు. ఆనాడు హామీలు అన్ని నెరవేరుస్తామని 6 గ్యారెంటీ హామీలు పేరిట ప్రజలను మభ్యపెట్టారు తప్పితే ఈ రెండు ఏళ్ల పాలనలో ప్రజలకు ఒనగరిన ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ఇచ్చే నిధులను సద్వినియోగం చేసి, 6 గ్యారెంటీ హామీలన్నీ అమలు చేసి అర్హులైన పేద ప్రజలు అందరికీ దక్కేలా చూడా లని కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు కోరారు.

# పాపిరెడ్డి నగర్ శ్రీ మినీ మేడారం సమ్మక్క - సారలమ్మ దేవస్థాన కమిటీ కొత్త అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్ నియామకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని పాపిరెడ్డి నగర్‌లోని శ్రీ మినీ మేడారం సమ్మక్క%-%సారలమ్మ దేవస్థాన కమిటీ కొత్త అధ్యక్షుడిగా అల్లం రమేష్ యాదవ్ నియమించారు. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అల్లం రమేష్ యాదవ్ దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటస్వామి, ప్రధాన అర్చకులు ప్రకాశ్ రావు, వెంకటేశ్, చైర్మన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, రాజి రెడ్డి, పర్వతాలు యాదవ్, శ్రీహరి యాదవ్, మురళీకృష్ణ పటేల్, గోవర్ధన చారి, సాయికుమార్ పటేల్, మాజీ అధ్యక్షులు శ్రీధర్ పటేల్, బాలు యాదవ్, నర్సింగరావు పటేల్, శ్రీలత పటేల్, అజ్జు, శ్రీకాంత్ యాదవ్, రాజా మీసా, గుండ్లకొండ బాలు, కిరణ్, రాజేష్, సుధాకర్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద సివిల్స్ అభ్యర్థికి హెల్పింగ్ హాండ్స్ చేయూత !



ముషీరాబాద్ మేజర్ న్యూస్:చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి సివిల్స్ సాధనే ఏకైక లక్ష్యముగా పోటీపరీక్షకు ప్రిపేర్ అవుతున్న మంచిర్యాల జిల్లాకు చెందిన ఎస్.అశ్విన్ కుమార్ అను నిరుపేద విద్యార్థికి తెలంగాణ ఎస్సి %డ% ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ చారిటీ తరపున అధ్యక్షులు గాయక్వాడ్ తులసిదాస్ మాంగ్, ప్రధాన కార్యదర్శి జె.ప్రేమ్ దేవేందర్ ఈరోజు తెలంగాణ సెక్రటేరియట్లో నిర్వహించిన ఒక కార్యక్రంలో %=o%.14,000 పద్నాలుగు వేల రూపాయల విలువ కల్గిన విలువైన 50 రకాల పుస్తకాలను శ్రీ వి.సైదా, ప్రభుత్వ అదనపు కార్యదర్శి చేతుల మీదుగా అందించారు. గతంలో కూడా ఎమ్మెసి చదువుకోవడానికి ఈ విద్యార్థికి %=o%.25,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులైన కోశాధికారి శ్రీ బి.గుణవంత్ రావ్ (ప్రభుత్వం ఉపకార్యదర్శి), శ్రీమతి ఎస్తేర్ రాణి, శైలజ, రాధాకృష్ణ, సూరజ్ బిన్నీ, ఉమ (రిటైర్డ్ ఉద్యోగి), ఎం.ప్రవీణ్ (నాయిబ్ తహసీల్దార్) లతో పాటుగా వివిధ శాఖలలో పనిచేసే సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు గాయక్వాడ్ తులసిదాస్ మాంగ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వ్యాపారాలు, పరిశ్రమల అభివృద్ధికి అధునాతన వ్యూహాలు అవసరం

## - ప్రముఖ వ్యాపార అభివృద్ధి వ్యూహకర్త వేణు కల్యాణ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వ్యాపార రంగాలలో అభివృద్ధి సాధించేందుకు మార్కెటింగ్ విస్తరించడం, సేల్స్ పెంచుకోవడం, టీమ్ రెస్పాన్సిబిలిటీస్, క్యాష్ ఫ్లో ఇష్యూస్, ప్రాఫిటేబుల్ బిజినెస్ మోడల్, హై పర్ఫార్ టీమ్ నియమించుకోవడం తదితర అంశాలు ప్రధానమైనవని ప్రముఖ వ్యాపార అభివృద్ధి వ్యూహకర్త వేణు కల్యాణ్ అన్నారు. యునిక్ లైఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'వ్యాపార రంగంలో ఎలా అభివృద్ధి సాధించాలి? అనే అంశంపై 'అల్టిమేట్ బిజినెస్ మాస్టరీ' వర్క్ షాప్ హైదరాబాద్ బేగంపేటలోని తాజ్ వివంటాలో సోమవారం జరిగింది. యునిక్ లైఫ్ ఆర్గనైజేషన్ సమన్వయకర్తలు సుశీల్ కుమార్ ఎర్రగుంట్ల, సతీష్ కుమార్ వనపర్తి, అర్చన నేతృత్వంలో జరిగిన ఈ వర్క్ షాప్ లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి సర్వీస్, ఇండస్ట్రీస్, టెక్స్టైల్, హాస్పిటాలిటీ మానేజ్మెంట్, ఎంఎస్ఎంఈ, రియల్ ఎస్టేట్, నెట్ మార్కెటింగ్, ఇన్సూరెన్స్ తదితర రంగాలకు చెందిన సుమారు 300 మంది పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ ను ఉద్దేశించి వేణు కల్యాణ్ మాట్లాడుతూ వ్యాపార సందేహాలపై, వ్యాపార రంగాల్లో విజయాలు సాధించడానికి సరైన దిశానిర్ధేశం చేశారు. ప్రధానంగా వ్యాపార వృద్ధి వ్యూహాలలో కొత్త మార్కెట్లలోకి విస్తరించడం (మార్కెట్ విస్తరణ), కొత్త ఉత్పత్తులు లేదా సేవలను అభివృద్ధి చేయడం (ఉత్పత్తి అభివృద్ధి), ఉన్న మార్కెట్లలో అమ్మకాలను పెంచడం (మార్కెట్ వ్యాప్తి) మరియు కొత్త మార్కెట్ల కోసం కొత్త ఉత్పత్తులను సృష్టించడం (వైవిధ్యీకరణ) తోపాటు వ్యాపార కార్యకలాపాలు, సామర్థ్యం మరియు కస్టమర్ చేరువను మెరుగుపరచడానికి కొత్త సాంకేతికతలను తెలిపుతూ, ఆర్గనైజేషన్ కల్చర్, వాల్యూస్ ఎలా క్రియేట్ చేయాలి, బిజినెస్ ఆటోపైలెట్ మోడ్ ఎలా పెట్టుకోవాలి తదితర అంశాలపై వేణు కల్యాణ్ మార్గనిర్దేశం చేశారు. ప్రతిఒక్కరికి అర్థమయ్యే విధంగా పూర్తిగా తెలుగులోనే జరిగిన ఈ వర్క్ షాప్ లో 'బిజినెస్ నెట్ వర్కింగ్' ఉపయోగాల'పై గెస్ట్ స్పీకర్ బిజినెస్ నెట్ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనాషా, 'బిజినెస్ లీడర్ షిప్' అంశంపై ఎఫ్.టి,సి.సి.ఐ అధ్యక్షులు ఆర్. రవికుమార్ ప్రసంగించారు.

# షీ స్ ఇండియా - మహిళల శక్తి ధైర్యం, అప్రతిహత భావనల వేడుక

-ఆకట్టుకున్న 'షీ'స్ ఇండియా' పోటీలు - షీ'స్ ఇండియా విన్నర్ జూహీ సింగ్ ఎంపిక




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్ ఒక ప్రేరణాత్మకమైన. షీ'స్ ఇండియా అనే ప్రత్యేకమైన, సేవ భావం తో నిర్వహించిన అన్ని రంగాల నుంచి వచ్చిన 23 మంది అసాధారణ మహిళలు ఒకే వేదికపై తమ సంకల్పాన్ని జయించామని షీ'స్ ఇండియా వేదికగ తమ ఆనందాన్ని తెలిపారు . 18 ఏళ్ల నుండి 81 ఏళ్ల వయస్సు ఉన్న పాల్గొనేవారితో, ఈ కార్యక్రమం వయస్సు ఏదైనా కావొచ్చు కానీ శక్తి, అందం, ఆకాంక్షలకు వయస్సుతో సంబంధం లేదని సాక్ష్యంగా నిలిచిందని వ్యవస్థాపకురాలు షరాన్ ఫెర్నాండేజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అత్యంత భావోద్వేగంతో కూడిన ముఖ్య ఘట్టాలలో ఒకటి మన వుమెన్ వారియర్స్‌కు చేసిన సత్కారం. అడ్డంకులను అధిగమించిన, కష్టకాలంలో నిలబడి పోరాడిన, ధైర్యం మరియు పట్టుదలతో ఇతరులకు ప్రేరణగా నిలిచిన మహిళలను గౌరవించడం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వారి సత్కారం మనకు నిజమైన విజయమేమిటో గుర్తు చేసింది అది పట్టుదల, అభిరుచి, లక్ష్యంలో ఉంటుందని నిర్వాకులు అన్నారు.

# మ్యాన్ హెూల్ మరమ్మతు పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని శివపురి కాలనీలో చేప ట్టిన మ్యాన్ హెూల్ మరమ్మత్తు పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కుమా ర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కింద ఉన్న నాలా డ్రైనేజీ జామ్ కావడంతో శివ పురి నుండి సిసిపిఎల్ మీదుగా వెళ్ళే డ్రైనేజీ పైప్ లైన్ జామ్ అయిందని తెలిపారు. తన సూచన మేరకు వాటర్ వర్క్స్ అధికా రులు అత్యవసరంగా వేయవలసిన పైప్ లైన్ ను మెజర్మెంట్ తీసుకున్నారని, అదేవిధంగా పాడైపోయిన మ్యాన్ హోల్స్ ను రిపేర్ చేయ డం జరిగిందన్నారు. అత్యవసరంగా దాదా పు 40 మీటర్ల భూగర్భ డ్రైనేజీని సత్వర మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉంద ని, ఎమర్జెన్సీ కోటాలో చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో వాటర్ వర్క్స్ అధికారులు అజయ్, ప్రణయ్, బిజెపి నాయకులు మురళి గౌడ్, రవి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్టళ్లపై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి నేత వినోద్ కుమార్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి కాలనీలో విచ్చలవిడిగా వెలుస్తున్న హాస్టల్లపై ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో ప్రైవేట్ హాస్టల్ల ఏర్పాటును అడ్డుకోవాలని కోరుతూ కాలనీవాసులతో కలిసి భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ సోమవారం ప్రజావాణిలో కమిషనర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో ప్రైవేటు హాస్టల్లు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అంబులెన్స్, క్యాబ్ మంచినీటి ట్యాంకర్ వంటి ఎమర్జెన్సీ సేవలకు సైతం తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని అన్నారు.. ధనార్జనే ధ్యేయంగా ఇంటి యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా, సరైన పార్కింగ్ సౌకర్యం లేకుండా ఇష్టారీతిన హాస్టల్లను ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, నాగలక్ష్మి, పద్మావతి, నాగేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, రాణి, వరప్రసాద్, సాయి శివరావు, భాస్కర్, శంకర్ రావు, నాయక్, శ్రీకృష్ణ, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో 'ఫిల్మ్ ఇన్ తెలంగాణ' ఘన ప్రదర్శన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణను దేశంలోనే అగ్రశ్రేణి సినిమా నిర్మాణ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేస్తోంది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టి, మార్గదర్శకత్వంలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-%2025లో 'ఫిల్మ్ ఇన్ తెలంగాణ' ప్రదర్శనతో పాటు ఇండస్ట్రీ ప్యానెల్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు. భారతదేశ సృజనాత్మక ఆర్థిక రంగంలో తెలంగాణను ముందంజలో నిలిపే లక్ష్యంతో రూపొందిన ఈ కార్యక్రమం 'ఒక దేశం%-%అనేక సినిమాలు' భావనకు బలమైన వేదికగా నిలవనుంది. తక్కువ సమయంలోనే సినిమాటోగ్రఫీకి అత్యంత అనుకూల రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు తెచ్చుకుంటున్న నేపథ్యంలో, ఈ ప్రదర్శన రాష్ట్ర భవిష్యత్ సాంస్కృతిక%-%ఆర్థిక వ్యూహానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రగతిశీల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సౌకర్యాలు, సులభతరమైన అనుమతి విధానాలు, 'తెలంగాణ రైజింగ్%-%2047' దీర్ఘకాలిక లక్ష్యాలతో సమన్వయమైన దృక్కోణమే ఇందుకు బలంగా నిలుస్తోంది. 'ఫిల్మ్ ఇన్ తెలంగాణ' కార్యక్రమం రాష్ట్రాన్ని పెట్టుబడులు, ఆవిష్కరణలు, సృజనాత్మక ప్రతిభకు కేంద్రంగా మార్చే కీలక మైలురాయి కానుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-%2025 ద్వారా ప్రపంచానికి మన రాష్ట్ర అవకాశాలను ఆహ్వానిస్తున్నాం. ధైర్యవంతమైన, భవిష్యత్‌కు సిద్ధమైన, సమావేశి వృద్ధితో ముందుకు సాగే రాష్ట్రంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేయడమే మా ఉద్దేశం. గ్లోబల్ పెట్టుబడిదారులు, సృజనాత్మక కళాకారులు కొత్త తెలంగాణలోని ఆశయాలు, అవకాశాలు, ఆత్మవిశ్వాసాన్ని స్వయంగా తెలుసుకోవాలి" అని అన్నారు. 'ఫిల్మ్ ఇన్ తెలంగాణ' ప్రదర్శనలో భాగంగా 'ఒక దేశం%-%అనేక సినిమాలు' అనే హై%-%లెవల్ మీడియా %డ% ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీ ప్యానెల్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ ప్యానెల్‌కు బాలీవుడ్, టాలీవుడ్, ఇతర భారతీయ సినిమా పరిశ్రమల నుంచి అర్జున్ కపూర్, జెనీలియా దేశ్‌ముఖ్, రితేశ్ దేశ్‌ముఖ్, అనిరుద్ధ రాయ్ చౌధురీ, రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా, జోయా అక్తార్, పార్థివ్ గోహిల్, అసిఫ్ అలీ, సుకుమార్ వంటి ప్రముఖ నటులు, దర్శకులు, నిర్మాతలు, ఓటిటి ప్లాట్‌ఫాం నాయకులు నాయకత్వం వహించనున్నారు. డిసెంబర్ 9న సమ్మిట్ అరేనాలో జరగనున్న ఈ ముఖ్యమైన చర్చలో పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలు, అంతర్జాతీయ నాయకులు పాల్గొని తెలంగాణ సృజనాత్మక దృష్టిని ప్రపంచానికి చాటనున్నారు. భారతదేశపు బహు%-%పరిశ్రమల సినిమా వ్యవస్థను మళ్లీ ఊహిస్తూ, వివిధ ప్రాంతాల ప్రత్యేకతలు, షూటింగ్ లొకేషన్లు, బడ్జెట్‌లు, విదేశీ చిత్రీకరణలు, సాంస్కృతిక విలువలపై సమగ్రంగా చర్చించనున్నారు. అలాగే, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త 'ఫిల్మ్ ఇన్ తెలంగాణ' విధానంలో సింగిల్%-%విండో ఫిల్మ్ క్లియరెన్స్, ముందస్తు ప్రోత్సాహకాలు, రాష్ట్ర మద్దతు ఉన్న లొకేషన్లు, లాజిస్టిక్స్, అంతర్జాతీయ ప్రమాణాల ఫిల్మ్ ఫెసిలిటేషన్/ఫిల్మ్ కమిషన్ మోడల్ వంటి అంశాలను వివరంగా ప్రదర్శించనున్నారు. ప్రతిపాదిత ఫిల్మ్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు, ఏ ఐ వి ఎఫ్ ఎక్స్ కేంద్రాలు, ఆధునిక పోస్ట్%-%ప్రొడక్షన్ వసతులతో తెలంగాణను భవిష్యత్‌కు సిద్ధమైన సినిమా హబ్‌గా మార్చాలన్న ప్రణాళికలను సమ్మిట్ వేదికగా వెల్లడించనున్నారు. సమ్మిట్ సందర్భంగా కీలక ఎం ఓ యు లు, పబ్లిక్%-%ప్రైవేట్ భాగస్వామ్యాలు, పెట్టుబడి ఒప్పందాలు ఖరారయ్యే అవకాశం ఉండటంతో, తెలంగాణలో సినిమా రంగానికి కొత్త ఉత్సాహం రాబోతోందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా దేశ, విదేశీ ప్రొడక్షన్‌లను ఆకర్షిస్తూ, రాష్ట్ర సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# ప్రజా సమస్యలపై డివిజన్‌లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి

## భూగర్భ డ్రైనేజి లైన్ మరమత్తులు, సీసీ రోడ్ల, కరెంటు స్తంభాలు, పనులు త్వరలోనే చేపడతామని హామీ



కర్మన్ఘాట్,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలోని చంపాపేట్ ఓల్డ్ విలేజ్ యెద బస్తీ, కే.కే కుంట, లో స్థానిక ప్రజా సమస్యలపై సోమవారం చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా బస్తీ వీదుల్లో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు తమ బస్తీలో సివరేజి కవర్ ప్లాస్టింగ్ చేసి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని చేసిన ఫిర్యాదు మేరకు అతి త్వరలో ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాటు చేసేందుకు వాటర్ వర్క్స్ అధికారులతో చర్చించి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వీటితో పాటు పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన తక్షణమే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వాటిని నోట్ చేసుకొని వీలైనంత త్వరగా అందుకు అవసరమైన నిధులు కేటాయించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, వాటర్ వర్క్స్ మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, ఇబ్రహీం, విద్యుత్ ఏ.ఈ శ్రీనివాస్, బస్తీ వాసులు రవి, కట్ట వెంకటేష్, చంద్ర శేఖర్, లక్ష్మణ్, దానం, కృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు పాశం శ్రీశైలం, సిల్వేరూ అనిల్, రాంపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదం సంతోష్ ఆధ్వర్యంలో సీతాఫలమండిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ సంబరాలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని, మూడో సంవత్సరంలోకి అడుగుపెడు తున్న సందర్భాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండిలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలను కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ బోనాలు, పోతరాజులు, కోలాటం వంటి పలు కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. మొదట చిలకలగూడా నుండి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి, హామీల అమలులో అనేక కీలక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ లక్ష్యం ప్రజల అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన రైతుల కోసం రూ.15,000 రైతు భరోసా, పంట బీమా, ఉచితంగా 200 యూనిట్లు విద్యుత్, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు, అన్ని రకాల పెన్షన్ల మొత్తాన్ని పెంపు, ఇంటి పట్టాల పంపిణీ వేగవంతంచేయడం జరిగిందని ఆదం సంతోష్ తెలిపారు. రానున్న మూడేళ్లలో మరిన్ని ప్రజా ప్రయోజన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి, 2047 విజన్‌ను లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిసిసి అధ్యక్షుడు వి. హనుమంతరావు, కల్వా సుజాత, జిల్లా అధ్యక్షుడు దీపక్ జాన్, అనిల్, అమరనాథ్, జలంధర్, కొండల వెంకటేశ్వర రావు, కిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏకరాగం- పుస్తకావిష్కరణ !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వంశీ ఇంటర్నేషనల్ / శ్రీ కృష్ణ స్వర రాగ స్రవంతి ఆధ్వర్యంలో ఏక రాగం దశ సి నీ గీతాలు రచన నాగేశ్వరి రూపాకుల పుస్తకావిష్కరణ త్యాగరాయ గానసభ లో జరిగింది.కళారత్న ఓలేటి పార్వతీశం సభాధ్యక్షత వహించారు ప్రముఖ గాయని ఎస్పీ శైలజ పుస్తకాన్ని ఆవిష్కరించారు.కే.రజనీ ప్రియ / సురేఖా మూర్తి / మాధవ పెద్ది సురేష్/ దైవజ్ఞ శర్మ /జ్యోతి వలభోజు! వంశీ అధినేత డా. వంశీ రామరాజు / ఆమంత గాయని పాల్గొన్నారు.ఈ సందర్భంగా సినీ సంగీత విభావరి జరిగింది.

# భక్త జన నీరాజనాలు అందుకుంటున్న హరిహర సుతుడు అయ్యప్ప : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భక్త జన నీరాజనాలు అందుకుంటున్న హరిహర సుతుడు అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు ఆత్మజ్ఞానాన్నికలిగించి సకల జీవులలో ఆ హరిహరపుత్రుని దర్శించే తత్వాన్ని రగిలించే మార్గం అయ్యప్ప మాలధారణ అని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అయ్యప్ప స్వామి వారి మండల దీక్షను పూర్తిచేసుకుని శ్రీ అభయ



ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గణపతి హోమం చేసి సన్నిధానం స్వాములతో కలిసి కొలన్ శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి శబరి యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానుల

# నెలవంక తొంగిచూసింది!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గిరిజా మూర్తి సంగీత స్వరాంజలి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది. రేమిణి రామ మూర్తి 65 వ పుట్టిన రోజు ఘనంగా నిర్వహించారు గాన మిత్ర చల్లా సౌభాగ్య లక్ష్మి జయ లక్ష్మి భువన రాధా / శోభన్ రుక్మిణి వెంకట్రావ్ తులసీరామ్ ప్రదీప్ చంద్ర పాటలను మధురంగా ఆలపించారు. మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు – శీర్షికన పాటల విభావరి జరిగింది.మంజుల పాల్గొంది. నెలవంక తొంగి చూసింది..పాటను రామ్మూర్తి / సౌభాగ్య లక్ష్మి పాడారు : ం, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐ మానవ వనరులను తగ్గించొచ్చు కానీ పూర్తిగా భర్తీ చేయలేం

## - సీనియర్ జర్నలిస్టు ఉడుముల సుధాకర్‌రెడ్డి - సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన శిబిరం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:జర్నలిజంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, మానవ వనరుల అవసరాన్ని పూర్తిగా తొలగించేస్తుందన్న భావన అసత్యమని సీనియర్ జర్నలిస్టు, ఏఐ నిపుణుడు ఉడుముల సుధాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్, ఏఐ ఫర్ డిజిటల్ రెడీనెస్ అండ్ అడ్వాన్స్‌మెంట్, డేటాలీడ్స్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం సోమవారం అవగాహన వర్క్‌షాప్‌ను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ... ఏఐ అనేది మానవాళికి ప్రత్యామ్నాయం కాదు, ఒక శక్తివంతమైన సహాయకారి మాత్రమేనని తెలిపారు. ఏఐ కారణంగా కొన్ని పనులు వేగవంతం అవుతాయని, కొంతమేర మానవ వనరులు తగ్గవచ్చని, కానీ పూర్తిగా మానవ నిర్ణయాలను భర్తీ చేయడం అసాధ్యం అని పేర్కొన్నారు.

వార్తా రచనలో మానవ పరిశీలన తప్పనిసరివార్తా సేకరణ, ఫాక్ట్ చెకింగ్, ఎడిటింగ్, లేఅవుట్ సూచనలు వంటి అంశాల్లో ఏఐ సాయం చేస్తుందని, కానీ తుది నిర్ణయం మాత్రం జర్నలిస్టుదే కావాలని ఆయన చెప్పారు.

"టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, వార్త యొక్క హృదయం మానవ పరిశీలనలోనే ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు.

వెబ్‌సైట్లు, డేటాలో ఉన్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని మాత్రమే ఏఐ స్పందిస్తుందని, సమాజంలోని వివక్షలు కూడా అదే రీతిలో ప్రతిబింబిస్తాయనే విషయం జర్నలిస్టులు గమనించాలని సూచించారు. మిస్‌ఇన్ఫర్మేషన్, డిస్‌ఇన్ఫర్మేషన్ యుగంలో జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డీప్‌ఫేక్‌లను గుర్తించే అనేక సాధనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.కచ్చితమైన సూచనలతోనే ఏఐ ప్రయోజనం ఎక్కువకథనం లేదా విశ్లేషణ కోసం ఏఐను వినియోగించాలనుకుంటే జర్నలిస్టు ముందుగా తాను కోరుకుంటున్న దిశ, ఉద్దేశ్యం, స్పష్టమైన సందేశాలను ఏఐకు ఇవ్వాలని సుధాకర్‌రెడ్డి సూచించారు. స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా ఏఐ ఇచ్చే అవుట్‌పుట్ పూర్తిగా ప్రయోజనకరం కాకపోవచ్చని తెలిపారు. జర్నలిజం నైపుణ్యం, అనుభవం, పరిశీలనలతో కలిసినప్పుడే ఏఐ అసలు సామర్థ్యం బయటపడుతుందని అన్నారు.జర్నలిస్టులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలిప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్.విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..."ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి జర్నలిస్టు నూతన టెక్నాలజీలను నేర్చుకుంటూ ముందుకు సాగాలి. ఇందులో ఏఐ కీలక పాత్ర పోషిస్తుంది. జర్నలిస్టుల్లో ఏఐ వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశాం" అని తెలిపారు.దాదాపు 80 మంది జర్నలిస్టులు ఈ అవగాహన శిబిరంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి వరికుప్పల రమేష్, కోశాధికారి రమేశ్ వైట్ల, సంయుక్త కార్యదర్శి బాపురావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రజాస్వామ్య బలోపేతంపై జాతీయ స్థాయి మేథోచర్చలు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రేస్2విన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ది వెస్టిన్ హైదరాబాద్ మైండ్‌స్పేస్ సహ%-%ఆతిథ్యంతో నిర్వహించిన డెమోక్రటిక్ సంఘ వార్షిక ఫోరం%-%2025 ఒక రోజు పాటు జరిగిన ఉన్నత స్థాయి సంభాషణలు, విమర్శాత్మక విశ్లేషణలు, ప్రజాస్వామ్య అంశాలపై గాఢ చర్చలతో హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా నుంచి వచ్చిన పాలసీ నిర్వాహకులు, పౌర నాయకులు, పండితులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సేవకులు పాల్గొన్న ఈ ఫోరం, భారత ప్రజాస్వామ్య భవిష్యత్తును మరింత సమగ్రంగా, న్యాయంగా, భాగస్వామ్యంతో ఎలా నిర్మించాలి అనే ప్రశ్న చుట్టూ సాంకేతిక, సామాజిక, రాజకీయ కోణాలను విపులంగా చర్చించింది. "పొలిటిక్స్‌కు మించి పాలసీ: అవగాహనతో మార్పు" అన్న అంశంపై జరిగిన ప్యానెల్ చర్చ ఫోరంకి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చర్చలో తమిళనాడు ఐటీ %డ% డిజిటల్ సర్వీసెస్ మంత్రి పలనివేల్ త్యాగరాజన్ పార్లమెంట్ సభ్యులు జి. రేణుకా చౌదరి, కె.ఆర్. సురేశ్ రెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయులు పాల్గొని, పాలనా వ్యవస్థల్లో సంస్కరణల అవసరం, సంస్థాపన బాధ్యతను బలోపేతం చేయడం, సాంకేతిక పరివర్తన ద్వారా ప్రజలకు చేరువైన సేవలు అందించడం, ప్రజల అవగాహన ఆధారంగా పాలసీ రూపకల్పనలో సామాన్య పౌరులు భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని స్పష్టంగా రేఖాంకితం చేశారు. 'నేటి భారత ప్రజాస్వామ్యం ఓటు హక్కు వద్ద ఆగిపోకుండా, శక్తివంతమైన పౌరసమాజం పాలసీల రూపకల్పనలో భాగం కావాలంటే సంస్థాగత మార్పులు అవసరం' అని ప్యానెల్ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఫోరం సందర్భంగా డెమోక్రటిక్ సంఘ చర్చల్లో భారత ప్రజాస్వామ్య పాలనపై ప్రస్తుతం ప్రభావం చూపుతున్న పది కీలక అంశాలను సమగ్రంగా ముందుకు తెచ్చారు. ప్రభుత్వ వ్యవస్థల్లో ఫైలుల క్లియరెన్స్‌కు మించి నిజమైన ఆధునికీకరణ, కేంద్ర రాష్ట్ర ఆర్థిక సమన్వయం, రాష్ట్రాల ఆర్థిక స్వయంప్రతిపత్తి, రైతుల సంక్షేమం కోసం దీర్ఘకాలిక వ్యవసాయ సంస్కరణలు, స్టార్టప్‌లకు పారదర్శక ప్రభుత్వ కొనుగోలు మార్గాలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులకు నిరంతర శిక్షణా వ్యవస్థలు, పట్టణ స్థానిక స్వపరిపాలన బలోపేతం, రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం వేగవంతం చేయడం, ఎన్నికల పారదర్శకతను పెంచడంలో డిజిటల్ సాంకేతికత పాత్ర, యువతకు ప్రజాజీవితంలో నాయకత్వ అవకాశాల నిర్మాణం, భారత ఉన్నత విద్యా వ్యవస్థను పునర్‌కల్పన చేసి నైపుణ్య లోటును తగ్గించడం



వంటి అంశాలు ముందుకు రావడం ద్వారా భారత ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న అవకాశాలు, సవాళ్లు, తక్షణం తీసుకోవాల్సిన విధాన నిర్ణయాలు ఏవో స్పష్టంగా కనిపించాయని నిర్వాహకులు వివరించారు. ఈ ఫోరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వార్షిక "చేంజ్‌మేకర్ అవార్డ్స్" కార్యక్రమంలో సమాజ సేవ, నాయకత్వం, సమగ్రత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో విశిష్టంగా సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. ప్రముఖ అతిథిగా హాజరైన శిల్పా రెడ్డి ఈ అవార్డులను అందజేస్తూ, సానుకూల సామాజిక మార్పు కోసం నిశ్శబ్దంగా పని చేస్తున్న వారి కృషిని గుర్తించి గౌరవించడం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి కీలకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బలోపేతమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న డెమోక్రటిక్ సంఘ, లాభాపేక్ష రహిత, రాజకీయ నిష్పక్షపాత సామాజిక సంస్కరణ సంస్థగా పౌర విద్య, మానవహక్కుల రక్షణ, మహిళా నాయకత్వ అభివృద్ధి, ఎన్నికల సంస్కరణలు, కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని దేశవ్యాప్తంగా ప్రోత్సహిస్తోంది. ఈ సంస్థను చైతన్య %వీ=ాఖ% స్థాపించగా, నటి రెజీనా కసాండ్రా సహవ్యవస్థాపకురాలిగా వ్యవహరిస్తున్నారు. తెలిసిన, ప్రశ్నించే, పాల్గొనే పౌరులే ప్రజాస్వామ్య సమాజానికి పునాది అన్న నమ్మకంతో మహిళా నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాలు, యువత నాయకత్వం, పౌర భాగస్వామ్య వర్క్‌షాప్‌లు, ఎన్నికల అవగాహన, ఓటర్ విద్య, గ్రామీణ పట్టణ స్థాయిలో సామాజిక సంస్కరణ, కమ్యూనిటీ మొబిలైజేషన్ కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడానికి డెమోక్రటిక్ సంఘ కృషి చేస్తోందని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.

# అయ్యప్ప నామ స్మరణతో మార్మోగిన సాగర్ కాంప్లెక్స్

## అఖిల భారత విశ్వకర్మ మహా సభ కార్యాలయంలో ఘనంగా అయ్యప్ప స్వాముల పూజా కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కాలనీ శరణం అయ్యప్ప, స్వామి అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది. అఖిల భారత విశ్వకర్మ మహాసభ యువజన విభాగం అధ్యక్షులు కౌలె అభిషేక్ ఆధ్వర్యంలో సోమవారం స్వాములకు బిక్ష ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల భజన కార్యక్రమాలు కాలనీ వాసులను ఆకట్టుకున్నాయి. దీక్షా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం హాజరై ఆధ్యాత్మిక చింతనతో శాంతిసమాజ నిర్మాణం ఏర్పాటు జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తోజు మధు స్వామి, గోపాలకృష్ణ గురుస్వామి, రవి గంట స్వామి, కత్తి స్వామి నారాయణ, కె మహేష్‌చారి, నవీన్‌చారి, వెంకటేశ్వరస్వామి, నరసింహస్వామి, కన్నె స్వామి భాను, రాహుల్ గురు స్వామి, ఆనంద్ కత్తి స్వామి, మాడుగుల రవి గుంట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి : వెంకటేష్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అయ్యప్ప స్వామి దయ ప్రజలు అందరిపై ఎల్లవేళలా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మల్కాజిరి బి బ్లాక్ ప్రెసిడెంట్ తుమట్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. గౌతంనగర్ 141 డివిజన్ జె ఎల్ ఎస్ నగర్ లో పి.వినోద్ కుమార్, పవన్ కుమార్, శేఖర్, చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వ హించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమానికి వారిఆహ్వానం మేరకు ఆయన హజరైనారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్య ప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గౌతంనగర్ 141 డివిజన్ ప్రెసిడెంట్ వైనాల ప్రవీణ్ కుమార్, విజయ వినాయక టెంపుల్ చైర్మన్ సిరిగిరి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్, శ్రీకాంత్ యాదవ్, జన్నయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.




ఇగ్నైట్ విద్యా సంస్థలు, అవంతిక కన్స్ట్రక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో జగన్ ఫిట్నెస్ స్టూడియో వారి సౌజన్యంతో హైదరాబాద్ గచ్చిబౌలి సెంట్రల్ యూని వర్సిటీ ప్రాంగణం ఆదివారం ఉదయం 5 గంటలకు స్వచ్ఛ హైదరాబాదు రన్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం సంబంచిన పోస్టర్ను పిఎసి చైర్మన్ శేరి లింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛత వంటి అంశాలపై ఈ రన్ నిర్వహించటం చాలా సంతోషకరమైన విష యమని ప్రజలందరూ ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించి వీటిలో పాల్గొ నాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇగ్నైట్ విద్యాసంస్థల చైర్మన్ చైర్మన్ రమేష్, అవంతిక కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీనివాస రెడ్డి, జగన్ ఫిట్నెస్ స్టూడియో నిర్వా హకులు జగన్మోహన్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు. కూకట్ పల్లి మేజర్ న్యూస్

## సత్యసాగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సత్యసాగర్ కాలనీలో సోమవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో రోడ్లు పాడయ్యాయని, సంక్షేమ సంఘం భవనానికి మరమ్మతులు చేయించాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 'మైనంపల్లి' చొరవతో పాఠశాలకు మంచి నీటి వసతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలతో మౌలాలి ఓల్డ్ సఫిల్ గూడలోని ప్రభుత్వ పాఠశాలలో మంచి నీటి వసతి లభించింది. మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ ప్రభుత్వ పాఠశాలకు మంచి నీటి పైప్ లైన్ ఉన్నా పురాతనమైన ఆ పైప్ లైన్ ద్వారా లో ప్రెజర్ నీటి సరఫరాతో బిందెడు నీళ్ళు కూడా రాక పోతుండటంతో గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులు, ఉపా ధ్యాయులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గత నెలలో పాఠశాల ఉపాధ్యాయులు మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు మంద భాస్కర్, వెంక టేష్, షేక్ జాన్ బీ, చందూ దృష్టికి తెచ్చారు. వారు వెంటనే సఫిల్ గూడ ప్రభుత్వ పాఠ శాలను సందర్శించి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు సమ స్యను వివరించారు. ఆయన వెంటనే స్పం దించి సైనిక్ పురి జలమండలి జీఎం సునీల్ కుమార్ కు ఫోన్ లో ఆదేశాలు జారీ చేయ డంతో, హుటాహుటీన సంబంధిత అధికారు లు పాఠశాల వద్దకు వచ్చి సమస్యను పరిశీ లించారు. త్వరలోనే పైప్ లైన్ మార్పించి ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ మేరకు సోమవారం పైప్ లైన్ పనులు పూర్తి చేసి ఫుల్ ప్రెజర్ తో తాగునీటి వసతిని పునరుద్ధరించడంతో పాఠశాల ఉపాధ్యాయు లు, విద్యార్థులు, సిబ్బంది ఎనలేని సంతోషం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో తాగు నీటి సమస్యను పరిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు,ఆ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెళ్ళికి నిరాకరించిందని యువతిని హత్యచేసిన యువకుడు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పెళ్ళికి నిరాకరించిందని ఓ యువతిని సమీప బంధువైన ఓ యువకుడు దారుణంగా హత్య చేసిన సంఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపన వివరాల ప్రకారం శ్రీకాకుళం కు చెందిన కాంతారావు, లక్ష్మి దంపతులు కూలీ పనులు చేసుకుంటూ పార్సిగుట్ట బాపూజీ నగర్‌లో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె పవిత్ర (19) మేనబావ అయ్యే ఉమా శంకర్‌తో పవిత్రకు సంక్రాంతి తర్వాత వివాహం చేయాలని పవిత్ర తల్లిదండ్రులు నిర్ణయించుకున్నారు. ఉమాశంకర్ టైల్స్ పనిచేయడంతో పాటు అతిగా మద్యం తాగుతాడని, ఆవారా గా తిరుగుతాడని ఈ పెళ్లికి పవిత్ర ఒప్పుకోలేదు. ఆదివారం పవిత్ర తో పాటు కుటుంబ సభ్యులు విజయవాడ వెళ్లి దుర్గమ్మ దర్శనం చేసుకుని సోమవారం ఉదయం ఇంటికి వచ్చారు. తనకు చెప్పకుండా విజయవాడ వెళ్లారని ఉమా శంకర్ పవిత్రపై కోపం పెంచుకున్నాడు. సోమవారం మధ్యాహ్నం ఉమా శంకర్ పవిత్ర ఇంటికి వచ్చాడు. పవిత్ర తల్లితో వివాహం చేయాలని వాగ్వాదానికి దిగాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో పవిత్ర తల్లి, చెల్లి ముందే పవిత్ర గొంతు లో పొడిచి అక్కడ నుండి పరారు అయ్యాడు. రక్తపు మడుగులో పవిత్ర అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పవిత్ర మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఏసీపీ శశాంక్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి వివరాలు సేకరించారు. క్లూస్ టీం వేలిముద్రలను సేకరించారు. మృతురాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

### కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తున్నామని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ పాదయాత్ర చేపట్టడం జరిగిందని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ వైశ్య బ్యాంక్ కాలనీలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కాలనీ వాసులు అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా స్థానికులు మాట్లాడుతూ వైశ్య బ్యాంక్ కాలనీ వాసులతో వారి సమస్యలు జిహెచ్ఎంసి పార్కు డెవలప్మెంట్, స్ట్రీట్ లైట్స్, పార్కులు, ఐమాక్స్ లైట్స్ కావాలని కార్పొరేటర్ ని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లైన్మెన్ నవీన్ రెడ్డి, ఎలక్ట్రికల్ పోల్స్ ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. అలాగే పార్క్ లో పెద్ద పెద్ద చెట్లు ట్రిమ్మింగ్ చేయాలని యూబిడి వారికి ఆదేశించారు.స్ట్రీట్ లైట్స్ పార్కులో బిగించాలని ఎలక్ట్రికల్ సూపర్వైజర్ కృష్ణ కు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ నిఖిల్ రెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్



శ్రీకాంత్, సూపర్వైజర్ కృష్ణ, ఓం ప్రకాష్, నవీన్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ రాజు, కాలనీ వాసులు అధ్యక్షులు శ్రీనివాస్, రాజు ప్రేమ్ కుమార్, శ్యామ్, దాస్, రత్నం, ప్రదీప్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్ పేట్‌లో పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రజావాణిలో డీసీకి పిర్యాదు



చందానగర్,మేజర్ న్యూస్ : హాఫీజ్ పెట్ డివిజన్ హాఫీజ్ పెట్ గ్రామ పరిధిలో గత రెండు మూడు నెలలుగా పారిశుధ్య సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకాకపోవడం తో రోడ్లపై దుమ్ము పేరుకుపోయి ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని సోమవారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీసీ శశిరేఖకు గ్రామ నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలికాలం తీవ్రత పెరగడంతో వాహనాలు వెళ్లే ప్రతి సమయంలో దుమ్ము గాలిలో వ్యాపించి గల్లీలన్నింట్లో దూళిగా మారి, ప్రజలు శ్వాస సంబంధిత సమస్యలు ఆరోగ్య ఇబ్బందులతో బాధపడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో స్పందించిన డీసీ వెంటనే సంబంధిత పారిశుధ్య అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డీసీ శశిరేఖ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మల రామకృష్ణ గౌడ్, శేర్లింగంపల్లి బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు, ఉద్యమకారుడు మిద్దెల మల్లారెడ్డి, మెహరాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సందీప్‌రెడ్డిపై మానవ హక్కుల సంఘానికి యాదవ జె.ఎ.సి ఫిర్యాదు

- సందీప్‌రెడ్డిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి
- యాదవ సంఘం జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మగూడెంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మామిడి నాగలక్ష్మి భర్త యాదగిరి యాదవ్‌ను కిడ్నాప్ చేసి విచక్షణా రహితంగా కొట్టి మూత్రం తాగించి భయభ్రాంతులకు గురిచేసిన సందీప్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని మానవ హక్కుల సంఘం కార్యాల యంలో యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు సిద్ది రమేష్ యాదవ్ లు సందీప్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ యాదగిరి యాదవ్ పై దాడి చేసిన సందీప్‌రెడ్డి అతిని అనుచరులపై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం హేయమైన చర్య అన్నారు. పాత్రదారులు, సూత్రదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జనరల్ స్థానాలలో బిసిలు పోటీ చేసే స్వతంత్రం లేకుండా పోయిందన్నారు. జనరల్ స్థానాలలో పోటీ చేసే స్వేచ్చను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ జెఏసి లీగల్ సెల్ అధ్యక్షుడు అడ్వకట్ పొన్నం రవీందర్ యాదవ్, ఏలే నరసింహ, బిసి అడ్వికేట్ నాయకులు కొంగల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఎస్.ఎం. సైకిల్ వరల్డ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి. పోచం పల్లి గండిమైసమ్మ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ ఎస్.ఎం. సైకిల్ వరల్డ్ ను సోమవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత స్వశక్తితో ఎదిగేందుకు వ్యాపార రంగాన్ని ఎంచుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ మాజీ మున్సిపల్ కౌన్సిల ర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణా యాదవ్, సాయి యాదవ్, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్తూరి మల్లేష్, నాయకులు రాజశేఖర్ యాదవ్, వేణు, ప్రవీణ్ నాయక్, ఇస్మాయిల్, నిర్వాహకులు షేక్ భాషు,షేక్ సాజిద్, షేక్ మజీద్, మహమ్మద్ మక్దూమ్, మహమ్మద్ అన్వర్, మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# డిసెంబర్ 9 నుంచి 'టీటీఏ సేవాడేస్ 2025' ప్రారంభం

- అమెరికాలో అతిపెద్ద తెలంగాణ సంఘం టీటీఏ
- తెలంగాణ వ్యాప్తంగా 40కి పైగా సేవా కార్యక్రమాలు
- డిసెంబర్ 25న టీటీఏ 10వ వార్షికోత్సవం.



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగు కళల తోటగా, తెలంగాణ సేవల కోటగా పేరుగాంచిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం (%ఝూ%), రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో "సేవాడేస్ 2025" కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ సేవా కార్యక్రమాలు డిసెంబర్ 9 నుంచి 23 వరకు తెలంగాణ జిల్లాల వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు టీటీఏ నాయకులు హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. డిసెంబర్ 14న గచ్చిబౌలిలో "10%ఖ% రన్" నిర్వహించి %ఞుఎ చీశ ఞశ ఐతీబస్త్రం% సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. అలాగే డిసెంబర్ 25న టీటీఏ 10వ వార్షికోత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నారు.ప్రతి సంవత్సరం నిర్వహించే సేవాడేస్ కార్యక్రమాల్లో భాగంగా ఆరోగ్యం, విద్య, రక్తదానం, ఆహార పంపిణీ, సామాజిక సేవ, యువతకు అవగాహన, గిరిజన ప్రాంతాలకు మద్దతు వంటి 40కి పైగా సేవా కార్యక్రమాలను ఈ ఏడాది ప్రకటించారు. హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, భూపాలపల్లి, మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, జనగామ, నల్లగొండ, యాదాద్రి తదితర జిల్లాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల రూపకల్పనలో టీటీఏ నాయకత్వ బృందం ముఖ్యపాత్ర పోషించింది. టీటీఏ ఫౌండర్ పైల మల్లారెడ్డి, ప్రెసిడెంట్ నవీన్ మల్లిపెద్ది, ఏసీ చైర్ విజయపాల్ రెడ్డి, కో చైర్ మోహన్ రెడ్డి పటలోళ్ల, సేవాడేస్ సలహాదారు డా. ద్వారకానాథ్ రెడ్డి, కన్వెన్షన్ 2026 చైర్ ప్రవీణ్ చింతా, 10వ వార్షికోత్సవ చైర్ %ఋుచీ% రెడ్డి, జాయింట్ ట్రెజరర్ స్వాతి చెన్నూరి, ఇంటర్నేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ జ్యోతి రెడ్డి దూదిపాల, %జుశ దీుణ% రమా కుమారి వనమా, అంతర్జాతీయ %ఠూ% నర్సింహ పెరుక, సేవాడేస్ కోఆర్డినేటర్ విశ్వ కంది, డా. వాణి గడ్డం తదితరులు వివరాలు వెల్లడించారు. అమెరికా నుండి టీటీఏ నాయకులు, వాలంటీర్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. 10వ వార్షికోత్సవ వేడుకలు 2014లో అమెరికాలో స్థాపించిన టీటీఏ, గత దశాబ్ద కాలంలో వేలాది మందికి సేవలు అందిస్తూ అతిపెద్ద తెలంగాణ సంఘాల్లో ఒకటిగా నిలిచింది. డిసెంబర్ 25న జరిగే 10వ వార్షికోత్సవంలో టీటీఏ చేసిన సేవలు, తెలంగాణతో ఉన్న బంధం, వివిధ రంగాల్లో చేసిన కృషిని ప్రదర్శించనున్నట్లు తెలిపారు. "పదేళ్ల ప్రయాణంలో తెలంగాణకు మరింత దగ్గరయ్యాం" అని నాయకులు పేర్కొన్నారు.డ్రగ్స్‌పై అవగాహను"10%ఖ% రన్" ప్రధాన ఆకర్షణ సేవాడేస్ 2025లో ప్రధాన అంశం %ఞుఎ చీశ ఞశ ఐతీబస్త్రం%. ఈ నేపథ్యంలో డిసెంబర్ 14న గచ్చిబౌలిలో జరిగే "10%ఖ% రన్"లో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, వాలంటీర్లు భారీగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ఫిట్‌నెస్‌ను ప్రోత్సహిస్తూ, మాదకద్రవ్యాలపై బలమైన అవగాహన సృష్టించడం లక్ష్యమని టీటీఏ నాయకత్వం పేర్కొంది. డ్రగ్స్ బారిన పడుతున్న యువతను కాపాడడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని వారు తెలిపారు. సేవా భావం, సామాజిక చైతన్యం, తెలంగాణపై మమకారంఈ మూడు ఆధారాలపై టీటీఏ సేవాడేస్ 2025 మరింత విస్తృతంగా సాగనుందని టీటీఏ ప్రకటించింది.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గోకుల్ ప్లాట్స్ లోని అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా విశేష స్పందన లభించింది. మహీంద్రా అశ్విత గృహ సముదాయం హఫీజ్ పేటలో ప్రణాళిక బద్ధమైన ఆరోగ్య రక్షణకు సంబంధించిన రైట్ క్లినిక్ వైద్య బృందం దాదాపు రెండు గంటల పాటు వివిధ అంశాలపై ప్రశ్న జవాబు పద్ధతిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ అవగాహన కార్యక్రమంలో చందు చౌదరి "క్లినిక్" డైరెక్టర్లు శ్రీనివాస వరప్రసాద్ ఎం గోవిందరావు, ఈ వైద్య ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో డాక్టర్ బి సుకన్య (జనరల్ ఫిజీషియన్) డాక్టర్ కే నిఖిలేష్ (పెడియాట్రిషన్) డాక్టర్ హర్షిత రెడ్డి (గైనకాలజిస్ట్) డాక్టర్ వి అర్జున్ (ఫిజియోథెరపిస్ట్) డాక్టర్ ఇందిరా చౌదరి (డైటిస్ట్) పాల్గొని ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమం కొనసాగింపులో భాగంగా గృహ సముదాయ సభ్యులకు వైద్య సదుపాయం అందించేందుకు డైరెక్టర్లు అంగీకరించారు. ఈ కార్యక్రమానికి ఆస్కా అధ్యక్షులు ఎన్ పాపారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి కృష్ణ స్వాగతం పలుకగా ఈ వైద్య శిబిరం ఆద్యాంత మాసక్తికరంగా కొనసాగింది.

# కేర్ బంజారా హిల్స్‌లో అరుదైన పారాథైరాయిడ్ శస్త్రచికిత్స విజయవంతం

## 25 ఏళ్ల యువకుడికి మళ్లీ నడిచే శక్తి - జీవనోపాధి పునరుద్ధరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ వైద్య బృందం ఒక అరుదైన మరియు అత్యంత ప్రమాదకరమైన కేసును విజయవంతంగా చికిత్స చేసింది. 25 ఏళ్ల క్యాబ్ డ్రైవర్ షేక్ అబ్దుల్ ఖాదర్‌కు పారాథైరాయిడ్‌లో దాగి ఉన్న కణితి (ట్యూమర్) కారణంగా తీవ్ర మెటబాలిక్ బోన్ వ్యాధి వచ్చింది. ఈ సమస్య వల్ల అతను దాదాపు ఏడాది పాటు మంచానికే పరిమితమై, నిలబడడం, నడ శక్తిని కూడా కోల్పోయాడు. అతడి ఒక్కరే కుటుంబానికి ఆదుకునే వ్యక్తి కావడంతో, ఈ వ్యాధి అతని కుటుంబం మొత్తం జీవనోపాధిని ప్రమాదంలోకి నెట్టింది. అతని ఇంట్లో ఒకే ఒక్క ఆదాయస్తంభం అయిన ఆ యువకుడు, గుర్తించబడని పారాథైరాయిడ్ కణితి కారణంగా ఏర్పడే తీవ్రమైన జీవక్రియ ఎముక వ్యాధి వల్ల నిలబడే, నడిచే శక్తిని క్రమంగా పూర్తిగా కోల్పోయాడు. ఇప్పటికే పరిస్థితి కఠినంగా ఉన్నప్పటికీ, కుడి బొటనవేలు ఇన్ఫెక్షన్‌తో పాటు టెర్మినల్-స్టేజ్ 'బ్రౌన్ ట్యూమర్' ఏర్పడటం వల్ల పరిస్థితి ఇంకా విషమించింది. దీనివల్ల భరించలేని నొప్పి, తీవ్రమైన వాపు, చేతకాని స్థితి ఏర్పడి, రోజువారీ జీవితమే కష్టసాధ్యమైంది. సర్జికల్ ఎండోక్రినాలజిస్ట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సంగీత ఝా నేతృత్వంలో జరిగిన సవివరమైన నిర్ధారణ పరీక్షల్లో, రోగనిర్ధారణ చాలా క్లిష్టమైన అరుదైన ఇంట్రాథైరాయిడల్ పారాథైరాయిడ్ ట్యూమర్ ఉన్నట్లు వెల్లడైంది. పూర్తి ఖచ్చితత్వంతో చేసిన శస్త్రచికిత్స ద్వారా కణితిని విజయవంతంగా తొలగించారు. బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ సర్జికల్ ఎండోక్రినాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సంగీత ఝా మాట్లాడుతూ, థైరాయిడ్ గ్రంథి వద్ద ఉండే పారాథైరాయిడ్ కణితులు చాలా అరుదుగా కనిపిస్తాయి. చాలా సందర్భాల్లో వాటిని గుర్తించకుండా మిస్ అవుతారు. ఈ కణితులు శరీర జీవక్రియపై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. అందుకే ముందస్తుగా రోగాన్ని గుర్తించడం, ఖచ్చితమైన శస్త్రచికిత్స చేయడం చాలా అవసరం. ఖాదర్ వేగంగా కోలుకోవడం, ప్రత్యేకమైన ఎండోక్రైన్ సంరక్షణ ఎంత ముఖ్యమో, అలాగే సరైన సమయంలో చికిత్స ప్రారంభిస్తే ఎంత మంచి ఫలితం వస్తుందో నిరూపిస్తుంది. మా మీద నమ్మకం ఉంచినందుకు రోగి కుటుంబానికి ధన్యవాదాలు. ఈ విజయవంతమైన ఫలితాన్ని అందించిన మా బృందం పట్ల నాకు గర్వంగా ఉంది" తెలిపారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, ఈ విజయంతో కేర్ బంజారా వైద్య బృందం యొక్క అసలు స్ఫూర్తి బయటపడింది. ఎంత క్లిష్టమైన కేసు అయినా, మా వైద్య నైపుణ్యం, బృంద సమన్వయం, అంకితభావం కలిసి పనిచేస్తాయి. డాక్టర్ సంగీత ఖచ్చితమైన చికిత్స, పూర్తిస్థాయి అంకితభావయి మేము ప్రతిరోజూ పాటించే ఉన్నత ప్రమాణాలకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్లిష్ట కేసులకు ఆశను కలిగించే, ప్రపంచ స్థాయి వైద్యం అందించే కేంద్రంగా మా ఆసుపత్రిని మరింత బలపరుస్తాం అని తెలిపారు.

# గ్రామ అభివృద్ధి మాధ్యేయం



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 9) గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి నిరంతరం కష్టపడతామని కొండకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎరుకల శేఖర్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రతి ఓటర్ని కలుస్తూ తనకు గ్రామ సర్పంచ్గా అవకాశం ఇవ్వాలని ఓటర్లను అడుగుతున్నారు. సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానాని, మీ మధ్య ఉంటూ గ్రామం అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపడతామని ఓటర్లకు వేడుకుంటున్నారు. శేఖర్ ఎన్నికల ప్రచారంలో యువకులు, మహిళలు పెద్ద ఎత్తున శేఖర్ వెంట ఉండి ఆయనకు అండగా నిలుస్తు న్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేలా తాను కష్టపడతానని ఓటర్లు తమ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను కోరుతున్నారు. తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే యువతి, యువకుల ఉపాధి కోసం కావలసిన చర్యలు తీసుకుంటానని, గ్రామ అభివృద్ధిలో అందరినీ కలుపుకుపోతూ, గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిది ద్దుతానని ఓటర్లకు తెలుపుతున్నారు. ఈనెల 14 జరగబోయే ఎన్నికలలో తన కత్తెర గుర్తుపై ఓటు వేసి తనకు కొండకల్ గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ఓటర్లను వేడుకుంటున్నారు.

# అకాలమరణం, బాధలో... శ్రీహిల్స్ కాలనీ మానవత్వం

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ అల్మాస్ గూడ 26వ డివిజన్ శ్రీహిల్స్ కాలనీలో వాస్తవ్యులు ఐక్యత, మానవత్వం మరొకసారి ప్రతిఫలించింది. కాలనీకి చెందిన రాకేష్ యాదవ్ గత శనివారం (06-12-2025) రాత్రి అకాలమరణం చెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయినా ఈ విషయం తెలిసిన వెంటనే కాలనీవాసులు మానవత్వం చాటారు. మరణించిన వారి
కుటుంబం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితిలో ఉందని తెలుసుకున్న కాలనీ ప్రెసిడెంట్ నడింపల్లి వెంకటేష్ గౌడ్ ముందడుగు వేచి, కాలనీలోని ప్రతి ఇంటి సహకారంతో మొత్తం రూ.45,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ సాయంతో రాకేష్ యాదవ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాలనీ వాసులు తోడుండటం విశేషమని పలువురు



కొనియాడారు.సమాజంలో పరస్పర సహకారం, మానవత్వం ఎలా ఉండాలో శ్రీహిల్స్ కాలనీ మరోసారి నిలబెట్టిందనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోందిని అన్నారు.

## గుర్రం గూడ బీ-గ్రేడ్ పబ్లిక్ స్కూల్‌లో 'ఎవల్యూషయా' మహోత్సవం

బాలాపూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 08):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ బీ-గ్రేడ్ పబ్లిక్ స్కూల్‌లో 'ఎవ ల్యూషయా' కార్యక్రమాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన ఆకర్షణీయ ప్రదర్శనలు, వైజ్ఞానిక నమూనాలు, వివిధ సంస్కృతులను ప్రతిబింబించే ప్రాజెక్టులు సందర్శ కులను, అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంటా మనోహర్ రెడ్డి, డైరెక్టర్ విశాంత్ రెడ్డి, ప్రెసిడెంట్ అనిత రెడ్డి హాజరయ్యారు. విద్యార్థుల ప్రతిభను అభినందించి, విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ..పుస్తకాలకే పరిమితమైపోకుండా ఆలోచనలకు ఆచరణ రూపం ఇస్తున్న విద్యార్థులు అభినందనీయులు తెలి పారు. విజ్ఞానంతోపాటు సామాజిక, సాంస్కృతిక అవగాహన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను మరింత వెలిగిస్తాయి, అని పేర్కొన్నారు. అదే విధంగా స్కూల్ ప్రిన్సిపాల్ గంటా విజయ లక్ష్మి మాట్లాడుతూ..విద్యార్థుల్లో పుస్తకాల జ్ఞానంతో పాటు ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించడం మా లక్ష్యం. ఆ దిశగా ప్రతి సంవత్సరం 'ఎవ ల్యూ షయా'ను ఒక ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌గా నిర్వహిస్తున్నాం"

# నేపాల్ డకాయిటీ గ్యాంగ్‌ను పట్టుకున్న నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు-కార్ఖానా పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు,కార్ఖానా పోలీసులుకల్సి నేపాల్‌కు చెందిన ఘరానా డకాయిటీ గ్యాంగ్‌కు చెందిన ఐదుగురిని అరెస్టుచేసి,వారివద్దనుంచి 23తులాల బంగారు అభరణాలు,రూ.95వేల నగదును,ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. గైక్వాడ్ వైభవ్,నార్త్ జోన్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్‌లు తెలిపారు. ఈ మేరకు సోమవారం సికింద్రాబాద్ ప్యాట్నీలోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేపాల్‌కు చెందిన డకాయిటీ గ్యాంగ్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలోని గన్‌రాక్ ఏన్‌క్లేవ్‌లో నివసిస్తున్న రిటైర్డు కెప్టెన్ డి.కె.గిరి ఆకస్మాతుగా నేపాలీ గ్యాంగ్ ఇంట్లోకి చొరబడి,వారి ఇంట్లోనున్న 23తులాల బంగారు అభరణాలు,రూ.95వేల నగదును దోచుకుని పరారీ అయినట్లు వారు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కార్ఖానా పోలీసులుకల్సి నిందితులకోసం తీవ్రంగా గాలించగా, సోమవారం తమకు లభించిన సమాచారం మేరకు కార్ఖానా ప్రాంతంలో కార్ఖానా ప్రాంతంలో గన్ రాక్ కాలనీలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఏ-1 రాజ్‌బహదూర్ షాహీ (36),వెస్ట్ బెంగాల్‌లోని భగవాన్ గోలాకు చెందిన ఏ-2 మహేంద్ర బహదూర్ షాహి (39),రాజేంద్రనగర్‌లోని భవాని కాలనీకి చెందిన ఏ-3 గొర్ఖే భదూర్ కామీ (40), నార్సింగిలోని ఖస్వా కాలనీకి చెందిన ఏ-4 అమిత బిసుకర్మ (22),టోలిచౌకిలోని ఆల్‌సఫా హోటల్ ప్రాంతంలో నివసిస్తున్న ఏ-5 సుభాష్ తమటా (19)లు అనుమానస్పదంగా తిరుగుతుండగా,వారిని పట్టుకుని విచారించగా, చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు వారు తెలిపారు. అరెస్టు అయిన నిందితులనుంచి 73 గ్రాముల బంగారు అభరణాలు,రూ.43,050 నగదు,ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుననట్లు వారు పేర్కొన్నారు. ఈ చోరి కేసులో ఏ-6 రేఖా దేవి రాల్,ఏ-7ఉమేష్ షాహీ,ఏ-8 ఉపేంద్ర షాహీ,ఏ-9మహేష్ సునార్,ఏ-10 సురేష్ సింగ్,ఏ-11 నేత్ర షాహీ,ఏ-12 ప్రేమ్‌సింగ్‌లు పరారీలో ఉన్నారని,వారికోసం తమ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కేసును ఛేధించిన వారిలో తిరుమలగిరి డివిజన్ ఏ.సి.పి. జి. రమేష్, నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. చంద్రశేఖర్,కార్ఖానా ఇన్‌స్పెక్టర్ బి. అనురాధ,మహంకాళి పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. రంగారెడ్డి,రాంగోపాల్‌పేట్ డి.ఐ. ఎస్. రాజశేఖర్,ఎస్.ఐ.లు కె.సాయినాథ్‌రెడ్డి,పి. జ్ఞానదీప్,కె.మహబూబ్ బాషా,బి. ఆశోక్‌రెడ్డితోపాటు కార్ఖానా పోలీస్ టీమ్,నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్ పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్ళపట్ల అప్రమత్తంగా ఉండాలి : నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. వి. అరవింద్‌బాబు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలో సైబర్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్స్ డి.సి.పి. వి. అరవింద్ బాబు హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఫేస్‌బుక్‌లో కపిపించిన నకిలీ డి-మార్ట్ ఆఫర్ ప్రకటనలను నమ్మి,హబ్సీగూడకు చెందిన 75 ఏళ్ళ వృద్దుడు రూ.1,09,610లు కోల్పోయిన సంఘటన తమ దృష్టికి వచ్చిందని డి.సి.పి. అరవింద్‌బాబు తెలిపారు. మోసానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాధితుడు ఫేస్‌బుక్‌లో రూ.208 కే విలువైన కిరాణా వస్తువులపై డి-మార్ట్ అందిస్తున్నట్లు ప్రచురించిన నకిలీ ప్రకటనను చూసి,ఆ ఆఫర్‌ను పొందడంకోసం బాధితుడు నకిలీ ప్రకటనవైపు మొగ్గుచూపి,నిండా మోసపోయినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి మోసాలకు ఏవరుకూడా గురికావద్దని, ఈక్రింది జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. అవాస్తవ ఆఫర్లపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఫేస్‌బుక్ లేదా ఇతర సోషల్ మీడియా ఫ్లాట్ ఫారమ్‌లలో సర్క్యూలేట్ అవుతున్న అతి తక్కువ ధరలకు సంబంధించిన ఆఫర్లను ఏమాత్రం నమ్మవద్దన్నారు. లింక్‌లు,ఏ.పి.కె.ఫైల్స్ ద్వారా తెలియని వ్యక్తులు పంపే అనుమానస్పద లింక్‌లు,ఆర్డర్ కన్ఫర్మేషన్,చెల్లింపు పేరుతో వాట్సాప్‌ద్వారా పంపే ఏపికే ఫైల్‌లు ఏట్టి పరిస్థితుల్లోను ఇన్‌స్టాల్ చేయవద్దన్నారు.అవి మీ ఫోన్‌ను హ్యాకర్ల నియంత్రణలోకి వెళ్ళేందుకు తగిన అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. డి-మార్ట్ వంటి విశ్వసనీయ సంస్థల ఆఫర్లను వారి అధికారిక వెబ్‌సైట్‌లను లేదా యాప్‌లద్వారా మాత్రమే ధృవీకరించుకోవాలని, వ్యక్తిగత వివరాలు ఫోన్,వాట్సాప్ లేదా మెసెజ్‌లద్వారా ఏవరికి మీ కార్డు



వివరాలు,ఓ.టి.పి.లు లేదా పాస్ వర్డ్‌లను పంచుకోవద్దన్నారు. సైబర్ మోసానికి గురిఅయినవారు వెంటనే మీ కార్డులను, బ్లాక్ చేసి,బ్యాంకుకు తగిన సమాచారం తెలియజేయాలని,అంతేగాక వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెం.1930కి కాల్‌చేసి,తగిన ఫిర్యాదు చేయాలన్నారు. అత్యవసర సంప్రదింపులకోసం సైబర్ మోసాలకు సంబంధించిన అత్యవసర పరిస్థితుల్లో దయచేసి ఫోన్ 8712665171కు కాల్ చేయాలని,లేదా వాట్సాప్ చేయాలని నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. వి. అరవింద్ బాబు ప్రజలను కోరారు.

# న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల ధర్నా

## -మీ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి పరిష్కరిస్తా - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్య మకారుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ లో తెలంగాణ ఉద్య మకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో మహత్తర పాత్ర పోషించిన ఉద్యమకారుల సమస్యలను త్వరలో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు. అదే విధంగా, మీ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళతానని చెప్పారు. ఉద్యమకారుల సమస్యలపై ముఖ్య మంత్రిని కలిసి విస్తృతంగా చర్చించి, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గౌరవిస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని మీ అందరి అభ్యున్నతికై తన శాయశక్తులా పని చేస్తానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, డోలి రమేష్, జేఏసీ వెంకన్న, అమీనుద్దీన్ తో పాటు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.



# ఘనంగా...పీవీ సత్యనారాయణ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ గౌతంనగర్ డివిజన్ సీనియర్ నేత, విజయ వినాయక దేవాలయం ఛైర్మన్ పీవీ సత్యనా రాయణ జన్మదిన వేడుక సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి,వారందరికి తినిపించారు. పలువురు నాయకులు సత్యనారాయణను కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సత్యనా రాయణ పుట్టినరోజు వేడుకలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షు డు తుమ్మట్ల వెంకటేష్ యాదవ్ , గౌతంనగర్, మౌలాలి, మల్కాజిగిరి డివిజన్ ల అధ్యక్షులు వైనాల ప్రవీణ్, పోతుల వినోద్ యాదవ్ ,జీడి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముడిమ్యాల అభివృద్దే లక్ష్యం

## –ఒక్కసారి అవకాశం ఇవ్వండి సేవకుడిలా ఉంటా : సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8) ః ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ సేవకుడిలా ఉంటూ గ్రామాభివృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తానని ముడి మ్యాల సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ముడిమ్యాల గ్రామ సర్పంచ్‌గా ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ముడిమ్యాల ప్రజల ఆశీర్వాదం తనకు కావాలని ఓటర్లను వేడుకున్నారు. గ్రామానికి సేవ చేసే భాగ్యం కల్పిస్తే గ్రామస్తుల రుణం తీర్చుకుంటానని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామస్తులకు అందించడమే పనిగా పెట్టుకుంటానని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. నన్ను ఆశీర్వాదించి ఓటు వేయాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో సీసీ రోడ్లు, మురుగుకాల్వలు, వీధిలైట్లు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ హరిఫ్ మియా, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, గోనె జంగారెడ్డి, గోనె సుదర్శన్‌రెడ్డి, మల్గాని సత్యం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఈనెల 10,11 తేదీల్లో జాతీయ సదస్సు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8) ః ఈనెల 10,11 తేదీల్లో చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శాంతి, న్యాయం, సమన్విత సమాజాల బలపర్చడం అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత, కన్వీనర్ డా.మహ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు. ఆర్థికశాస్త్రం విభాగంలో జరుగుతున్న సదస్సులో శాంతినిర్మాణం, సమగ్రాభివృద్ధి,లోకతంత్ర పరిపాలన, సంస్థాగత బలోపేతం వంటి ఆధునిక సవాళ్లపై చర్చించేందుకు పండితులు, విద్యావేత్తలు, విధాన నిపుణులు, పరిశోధకులు హాజరుకానున్నారని తెలిపారు. 10న జరిగే ప్రారంభ సదస్సుకు తెలంగాణ ఉన్నతమండలి చైర్మెన్ ప్రొ.వి.భాలకృష్ణారెడ్డి, మాజీ రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్(మాజీ ఓఎస్డీ), ప్రెస్ సెక్రటరీ సత్యనారాయణ సాహు, తెలంగాణ ఉన్నత మండలి మాజీ చైర్మెన్ ప్రొ.ఆర్.లింబాద్రి హాజరై పలు ఉపన్యాసాలు ఇవ్వనున్నారని తెలిపారు. ఈసదస్సు ప్రిన్సిపల్ డా.కాంచనలత మార్గదర్శకత్వంలో ఉంటుందని, కన్వీనర్ డా.అబ్దుల్ మాలిక్ శాస్త్రీయ ప్రణాళిక అంశాలను సమన్వయం చేస్తాని చెప్పారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 6సంకేతిక సమావేశాలు, బహుళసమాజంలో సమరస్యం, సమాగ్రాభివృద్ధి, మార్గదర్శకాలు, లోకతంత్ర సంస్థలు, న్యాయపరమైన సంస్కరణలు, శాంతి, విద్య, డిజిటల్ వంటి అంశాలపై దేశవ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల నుంచి పరిశోధకులు, నిపుణులు పలు పత్రాలు సమర్పించి చర్చిస్తారని తెలిపారు.